

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు సోమవారం 20 నవంబర్ 2023 www.navatelangana.com

నోటు చుట్టూ ఓటు

- డబ్బులుంటే రాజకీయం
- నిదులుంటేనే సీటు
- కోట్లు ఖర్చు చేస్తున్న నేతలు
- సామాన్య అభ్యర్థుల పరిస్థితి దారుణం
- ఓటుకు రేటు నిర్ణయిస్తున్న ఓటర్లు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం. అలాంటి ఓటును మార్కెట్‌లో అమ్మకానికి పెట్టారు. ఎన్నికలంటేనే నోట్ల కట్టలంటూ ప్రచారం నడుస్తుంది.రాజకీయమంతా డబ్బు చుట్టూ తిరుగుతుంది.డబ్బులు ఉంటేనే రాజకీయం అనే రీతిలో పరిస్థితి మారింది. అలాగని డబ్బు ఉన్నంత మాత్రాన గెలుస్తామని కూడా లేకుండా పోయింది. ఓటుకు రేటు నిర్ణయించి అభ్యర్థి నుండి మరి ముక్కుపిండి వసూలు చేస్తే పరిస్థితి ఏర్పడింది. నోటి ఇస్తేనే ఓటు వేస్తామని స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో నోటు చుట్టూనే ఓట్లు తిరుగుతున్నాయి. రాజకీయాల్లో సామాన్యులు వచ్చే పరిస్థితి లేదు. ఒకవేళ వచ్చిన డబ్బులు లేకుంటే రాజకీయాల్లో పనికిరారని అలాంటివారు ఎన్నికల్లో దూరంగా ఉండాలని జనాలు హితబోధ చేస్తున్నారు. ఎంతసేపు ఓటుకు నోటు ఇచ్చే అభ్యర్థుల విషయంపైనే చర్చ చేస్తూ నీతి, నిజాయితీని కనుమరుగు చేస్తున్నారు. ఇప్పుడు ఇదంతా రాజకీయ క్రీడగా మారింది..

పెయిడ్ ఆర్టిస్టులు వారే.. జెండాలే వేరు...

ఎన్నికలంటేనే ప్రజలకు జాతర.గతంలో పార్టీ విధి విధానాలను నచ్చి ఆయా పార్టీల్లో పనిచేసేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎప్పుడు ఎవరు ఏ పార్టీ మారుతారో ఏ కండువా కప్పుకుంటారో అర్థం కాని పరిస్థితి ఉంది.స్వార్థంకోసం పార్టీలు మారుతున్నారు.ఇదంతా ఒక భాగమైతే పార్టీల ప్రచారంలో కీలక భూమిక పోషించే పెయిడ్ ఆర్టిస్టుల వ్యవహారం మరోరకంగా ఉంది.ఈ ఎన్నికలో ప్రచారం చేసే పెయిడ్ ఆర్టిస్టులు పూటకో పార్టీ మారుతూ ప్రచారాలు చేస్తున్నారు.ఏ పార్టీ మీటింగ్ జరిగిన ఆ పెయిడ్ ఆర్టిస్టులే కన్పిస్తుంటారు.పేద ప్రజలు పొట్టకూటి కోసం జెండాలు మారిస్తే తప్పులేదు.కానీ నాయకులు పూటకో పార్టీ మారడం పట్ల నేతల్లో కలవరం పెట్టిస్తుంది.

ప్రచారానికి రూ.కోట్లు ఖర్చు

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పోటీ చేసేందుకు విస్తృత ప్రచారం చేస్తుంటారు. పోటీ చేయదలచుకున్నప్పుడు ముందు నుంచి ఆ నియోజకవర్గ ప్రజలను మచ్చిక చేసుకున్న పనిలో ఖర్చు చేస్తున్నారు.ఎన్నికల సమయంలో గ్రామాల్లో వార్డుల వారీగా ప్రచారం చేసేందుకు కార్యకర్తలను మిగతా 7లో...



దేశానికి పట్టిన శని మోడీ బీజేపీ ప్రభుత్వం

- రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనకు కాలం చెల్లింది
- ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి
- సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు

నవతెలంగాణ-చౌటుప్పల్

దేశానికి పట్టిన శని కేంద్రంలోని మోడీ బీజేపీ ప్రభుత్వమని సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు విమర్శించారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మునుగోడు సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి గెలుపు కోసం నిర్వహించిన రోడ్డు షోలో మహిళల కోలాటలు, కళాకారుల డప్పు చప్పుళ్లు, ఆటపాటలు, వంద మీటర్ల ఎర్రజెండా చేతబూని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, మహిళలతో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. చౌటుప్పల్ పట్టణకేంద్రం ఎరుపుమయంగా మారింది.ఈ రోడ్డు షో చిన్నకొండూరు చౌరస్తా వరకు కొనసాగింది. జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ బహిరంగసభలో మధు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనకు నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలతో కాలం చెల్లిపోతుందన్నారు.ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వార్త మెయిన్ పేజీలో...



భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి సీపీఐ(ఎం)ను గెలిపించండి

- సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యేఅభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భువనగిరి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు,భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ ప్రజలను కోరారు.ఆదివారం మండలపరిధిలోని మామిళ్లగూడెం, పెద్దరావులపల్లి, ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, రేవనపల్లి, జూలూరు, పెద్దగూడెం గ్రామాలలో పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో తనను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక గొప్పలు చెబుతూ సంక్షేమపథకాలు ప్రకటించి వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.పదేండ్లకాలంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కనీసం భువనగిరి జిల్లాకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటును పట్టించుకోలేదని విమర్శించారు.భువనగిరి నియోజకవర్గం విద్య, వైద్యం,అభివృద్ధి, ఉపాధిపరంగా అన్ని రంగాల్లో వెనకబాటుకు గురైందన్నారు.సీపీఐ(ఎం) అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే నియోజకవర్గంలోని విద్యా ,వైద్యం, ఉపాధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు.గెలిచిన వెంటనే ప్రభుత్వ డిగ్రీ కాలేజీతో పాటు టెక్నికల్ విద్య కోసం కృషి చేస్తానని చెప్పారు.మూసీ కాలుష్యంతో అల్లాడుతున్న పోచంపల్లి ప్రాంతాన్ని కాలుష్య మిగతా 7లో...

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ జనరల్ అబ్జర్వర్ అజయ్ వి నాయక్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాఫీగా జరిగేలా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ జనరల్ అబ్జర్వర్ అజయ్‌వినాయక్, కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా సూచించారు. కేంద్ర ఎన్నికల స్పెషల్ అబ్జర్వర్లు ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ సీఎన్ మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల్‌కుమార్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే, డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, అడిషనల్ డిప్యూటీ పోలీసు కమిషనర్ రవికుమార్‌లతో సమావేశమైమాట్లాడారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో విధులు నిర్వహించాలన్నారు.వెబ్‌కాస్టింగ్ పరిశీలించాలని, మైకో అబ్జర్వర్స్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పరిశీలించాలన్నారు. పోలింగ్‌కేంద్రాల వద్ద బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకునేలా, హోమ్ ఓటింగ్ కార్యక్రమంలో ఓటింగ్ గోప్యతను కాపాడాలని, సీ-విజిల్‌యాప్ ద్వారా నిబంధనల ఉల్లంఘనలపై ప్రజలు ఫిర్యాదులు చేసేలా, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా క్షేత్రస్థాయిలో స్వీప్ ప్రచార కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనమంతు కే జెండగే జిల్లాలో ఎన్నికల మిగతా 7లో...

c m y k

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం నవంబర్ 20, 2023 www.navatelangana.com

'రాజగోపాల్‌రెడ్డికి మునుగోడులో ఓటుహక్కే లేదు'

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు

మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మునుగోడు నియోజకవర్గంలో ఓటు హక్కు లేదని, తన ఓటు ఈ నియోజకవర్గంలో చెల్లదని, మరొక నియోజకవర్గం నకిరికల్‌లో ఆయనకు ఓటు ఉందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బోడంగి పర్తి, శీర్దపల్లి తస్కానిక్ గూడెం, పడిమడితల కోటయ్య గూడెం, ఊడతల పల్లి గ్రామాలలో ప్రచార నిర్వహించి మాట్లాడారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు బెష్ గా ఉన్నాయన్నారు. మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి తనకు ఎమ్మెల్యే నౌకరి ఇవ్వాలని ఓటర్లను కోరారు. అనంతరం వివిధ పార్టీల నుండి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి రెడ్డి, ఎంపీపీ పల్లె కళ్యాణి, జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, గుర్రం వెంకటరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆన్‌లైన్‌లో ఆంగ్లభాష బోధన



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్ర పరిశోధన విద్యాసంస్థ వారి సహకారంతో విల్ టు కెన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్లైన్ శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఒక రోజు ఫిజికల్ క్లాస్‌ను ఆదివారం నల్గొండ పట్టణంలోని టిటిడీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 600 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామచందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తరగతుల ముఖ్య ఉద్దేశం గవర్నమెంట్ పాఠశాలలలో చదివే ప్రతి విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్లుగా ఇంగ్లీష్ మాట్లాడేటట్టు చేయటమన్నారు. విల్ టు కెన్ సంస్థ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు తెలంగాణలో 20 జిల్లాల ఉపాధ్యాయులకు ఈ తరగతులను పూర్తి చేశామని, అలాగే ఎస్సీఈఆర్టీ సహకారంతో మొత్తం తెలంగాణలో మిగతా జిల్లాలకు కూడా క్లాసెస్ త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ కి ఇంత మంచి సహకారాన్ని అందించిన డీఈవో, ఎంఈఓ, ఏఎంఓ. కు రామేశ్వర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఏ ఎం ఓ రామచంద్రయ్య ఉపాధ్యాయులు బక్కా శ్రీనివాస చారి, సైదులు, 600 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూసుకుంట్లను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-నాంపల్లి

నవంబర్ 30న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలలో మునుగోడు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ నాంపల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, ఇట్టం వెంకటరెడ్డి కార్యకర్తలతో కలిసి ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రచారం కార్యక్రమంలో నాంపల్లి హనుమంతు, సంఘం గణేష్, గంజి సంజీవ,యాదయ్య, సైదులు, ఎదుళ్ల యాదగిరి, సైదులు, సత్తయ్య, నరసింహ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థి చినవెంకులును గెలిపించండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు దొందు దొందేనని విమర్శించారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే లేని అసెంబ్లీ పూజారిలేని దేవాలయం లాంటిదని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి ప్రజాపక్షాన నిలబడే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, నాయకులు ఎల్లయ్య, అంజయ్య పాల్గొన్నారు.



బహుజనులకు రాజ్యాధికారం రంగన్నతోనే సాధ్యం

సీపీఐ(ఎం)కు బీఎస్పీ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-మిర్యాలగూడ

బహుజనుల రాజ్యాధికారం రంగన్నతో సాధ్యమవుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ బహుజన సమాజ్ పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం బహుజన సమాజ్ పార్టీ కృషి చేస్తున్న అందులో భాగంగానే జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. కొన్ని అనివార్య కారణాలు నిత్య బిఎస్పి వేసిన నామినేషన్ తిరస్కరణ గురైందని చెప్పారు. జూలకంటి రంగారెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నారని అందుకే తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో బ్యాలెట్లు ఏనుగు గుర్తు ఉండకపోవడం వల్ల కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు జూలకటి రంగారెడ్డి గుర్తు అయిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఆయన గెలుపు కోసం బీఎస్పీ పార్టీ కార్యకర్తలు నాయకులు శయా శక్తుల కృషి చేయాలన్నారు. సైనికులుగా పనిచేసి రంగన్న గెలుపుకు పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్,బీఎస్పీ నాయకులు దినేష్, శాంతి కుమార్, గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.



నేడు నకిరేకల్‌కు రానున్న కేసీఆర్

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఈనెల 20న నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మూసి రోడ్డులో నిర్వహించనున్నారు. ఈ సభ ఏర్పాట్లను ఆదివారం రాజ్యసభ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నకిరేకల్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వారి వెంట మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, పట్టణ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, నాయకులు సంధినేని వెంకటేశ్వరరావు, రాచకొండ శ్రవణ్ సతీష్ చెవుగోని శంకర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఓడించాలని నిరుద్యోగుల ర్యాలీ

నవతెలంగాణ-నకిరేకల్



నిరుద్యోగ యువత పట్ల వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించాలని కోరుతూ మండలంలోని మంగళపల్లి గ్రామ గ్రంథాలయ నిరుద్యోగ యువత ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పదేళ్లలో నిరుద్యోగ యువతకు చేసిందేమీ లేదన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటూ యువత వారి తల్లిదండ్రులను, అవ్వ తాతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గ్రంథాలయ యువత పాల్గొన్నారు.

రంగన్నను గెలిపించాలంటూ ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ



సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డిని గెలిపించాలంటూ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ కోరారు. ఆదివారం పట్టణంలోని 42, 43 వార్డులలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్న రంగన్నను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆయన హయంలోని అభివృద్ధి జరిగిందని మరొకసారి అవకాశం కల్పిస్తే అన్ని వర్గాల సంక్షేమం ,అభివృద్ధి కోసం కృషి చేస్తారన్నారు. రంగన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మీనారాయణ గుంటోజు విష్ణు, హరి బాబు, సాయి, లీల బాగ్యా రాము, తార షింగ్, అది, కార్తిక్ పాల్గొన్నారు.

వీరేశంను గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందంపల్లి గ్రామంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంను గెలిపించాలని కోరుతూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మాడుగులపల్లి

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని తోపుచర్ల గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలకంటి రంగారెడ్డి మూడు పర్యాయాలు మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసి తన సుదీర్ఘ అనుభవంతో నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడ్డారన్నారు. గ్రామాలలో జూలకంటి రంగారెడ్డి ఓటు వేస్తామని పేదల పక్షపాతి రంగారెడ్డిని మళ్లీ అసెంబ్లీకి పంపిస్తామని ప్రజలు తెలుపుతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు వెంకట్ రెడ్డి, పతాని శ్రీను, లక్ష్మయ్య, పోలేబోయిన వరలక్ష్మి, రెమడాల భిక్షం, కోడిరెక్క వెంకన్న, కోడి రెక్క రాధిక, శీలం పద్మ పాల్గొన్నారు.

'రాజగోపాల్‌రెడ్డికే పట్టం కట్టాలి'

నవతెలంగాణ-చండూరు

అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు ప్రజలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికే పట్టం కట్టాలని పీసీసీ మెంబర్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు పెరిక వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం గట్టుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో చెయ్యి గుర్తు పై ఓటు వేసి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్ డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు దండు యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ మందం జగన్నాథం, బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మల్లేష్ ఉన్నారు.

వేముల వీరేశంను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం విజయాన్ని కాంక్షిస్తూ చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 2వ, 8వ వార్డ్‌లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు ,కౌన్సిలర్ కోనేటి కృష్ణ, కుక్కల మోహన్ , జిట్టా చంద్రకాంత్, మేడిశెట్టి ఉమాశంకర్, ఏర్పుల పరమేష్, బొబ్బుల రామ్ రెడ్డి, ఎండి మోబిన్, పాల శివ, బోడ స్వామి, దేశపాక రాజేష్ , జిట్ట చిన్నస్వామి, బోడ శ్రీను పాల్గొన్నారు.

గాదరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ అన్నారు.తిరుమలగిరి మండలం జలాలపురం గ్రామంలోని 289,290 బూత్ లలో ప్రచారం చేస్తూ 9ఏండ్లలో జరిగిన అభివృద్ధి,సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు.బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేని ఫెస్టోను ఓటర్లకు తెలియజేస్తూ, రాష్ట్ర అభివృద్ధి నియోజకవర్గం మరిన్ని సంక్షేమఅభివృద్ధి పథకాలతో ముందుకు సాగాలంటే గాదరిని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తెడ్డు భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్, భూపతి దయాకర్, ఎర్రవెల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఆకుల నాగయ్య, ఎంపీటీసీ కొమ్ము పున్నమ్మా, వాన్ పాయ్,బెట్టం నాగేశ్వర్ రావు, స్కూల్ చైర్మన్ శివగాని రమేష్, వేముల దేవయ్య, కొమ్ము రామారావు ఎర్రవెల్లి రవి, కొమ్ము ఎల్లయ్య, కర్రె సోమన్న, దొంగరి పాపయ్య,టి. శ్రీను ,కార్యకర్తలు పాల్గొన్నారు.


కేసీఆర్ తోనే సాధ్యమంటూ తుంగతుర్తి

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

● సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు రామచంద్రారెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ గాదరి కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళలు యువతీ యువకులు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి వీధుల్లో కోలాటాల మధ్య పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కుశలవ రెడ్డి,దుర్గయ్య,శ్రీహరి, సూర్యప్రకాశ్,లక్ష్మయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్‌ను ఆరు గ్యారంటీలే గెలిపిస్తాయి

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తాయని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తొణుకునూరి సైదులు గౌడ్ అన్నారు ఆదివారం మండలపరిధిలోని వెంకేపల్లిలో రామాలయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామెల్ గెలుపు కోసం ప్రత్యేక పూజలునిర్వహించారు.అనంతరం ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ఇచ్చిన హామీలైన 6 పథకాలను వివరిస్తూ అవగాహన కల్పించారు.కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కుంట చంద్రారెడ్డి, నాయకులు పవన్‌రెడ్డి,పేర్ల గంగయ్య, ఆదిరెడ్డి,పాల్వాయి పరుశరాములు, బాత్కలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులునర్సింగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న 6 గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు.పార్టీలో చేరిన వారిలో సంగెం మధు, మద్దిపల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో శిగనబోయిన, దాసరి సోమయ్య పాల్గొన్నారు..

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

● ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ స్టార్ క్యాంపియనర్, భువనగిరి ఎంపీ, మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం తుంగతుర్తి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ తోనే పేదలకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందు తాయన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో కటకం వెంకటేశ్వర్లు, బత్తుల జలంధర్, వీరబోయిన రాములు యాదవ్,కటకం సూరయ్య, చర్లపల్లి మల్లమ్మ సాయిలు, బొంకూరి రంజిత్, లీప్,ఉపేందర్,సంతోష్,పుల్లయ్య ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు దొనకొండ రమేష్ పాల్గొన్నారు.



కాకి సోదరులకు ప్రాధాన్యత కల్పిస్తాం

● కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల కోసం అనునిత్యం సహకారం అందించే ప్రజా ఆదరణ గల కాకి సోదరుల కుటుంబాలకు ప్రాధాన్యత కల్పిస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని కొత్తతండా, బోరింగ్ తండా, ఆత్మకూరు, నిమ్మికలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా ఆత్మకూరు మండలంలో ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న కాకి సోదరుల కుటుంబాలను ఎన్నికల సమయంలో ఉపయోగించుకుంటూరు తప్ప ప్రాధాన్యత కల్పించడం లేదన్నారు.అనంతరం మండలం లోని కొత్తగూడెం పాతర్లపాడు స్టేజి బోరింగ్ తండా, ఆత్మకూరు, ఏపూరు, రామన్నగూడెం, నెమికల్ గ్రామాల నుండి కాకి సోదరుల సానుభూతిపరులు సుమారు 2000 మంది బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాకి కృపాకర్‌రెడ్డి, కే శే.దయాకర్‌రెడ్డి కుమారుడు కాకి జార్జిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆత్మకూరు నుండి నెమ్మికల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళలు కోలాటాలు , బోనాలతో ప్రదర్శన నృత్యాలతో స్వాగతం పలికారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కాకి లక్ష్మమ్మ,మాజీ ఎంపీపీ యాతాకుల పున్నమ్మ, మల్లయ్య, మాజీ సర్పంచులు లక్ష్మయ్య, సత్యం, అస్సం రాంరెడ్డి, ఉప్పలయ్య, కొప్పుల శేఖర్‌రెడ్డి, కాకి రంగారెడ్డి చేరారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న,టీజేఎస్ నాయకులు,దర్శార్జున్, శనగాని రాంబాబుగౌడ్, కందాల వెంకట్‌రెడ్డి, కర్నాకర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, గుడిపాటి నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ నాయకులు గోపగానిరవి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమపాలన సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ అన్నారు.ఆదివారం మండలపరిధిలోని రావులపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోటే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగు తుందన్నారు.ఈ మేరకు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.పార్టీలో చేరిన వారిలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జోగునూరు సుందర్రావు, చింతకుంట్ల చంటి, వెంకటేష్, గుంజ మురళి, అయిత వెంకన్న, మురళి,శ్రీను,వెంకన్న ,చింతకుంట్ల నాగేష్,చింతకుంట్ల నరసయ్య, ముత్తయ్య, కొమ్ము మధుసూదన్, సతీష్ తో పాటు మరో 100 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌తో పాటు చింతకుంటబాబు పాల్గొన్నారు.



ఘర్‌వాపసి పిలుస్తోంది తమ్ముళ్లు

● నా బలం ప్రజలు..నా బలగం కార్యకర్తలు

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తన 40 ఏండ్ల రాజకీయ చదరంగంలో సంపాదించింది శూన్యం అని..కానీ ప్రజలు, పార్టీ సేవా కోసం మాత్రం ఆస్తులన్నింటిని త్యాగం చేసి వారి హృదయాల్లో మాత్రం సుస్థిర స్థానం సంపాదించు కున్నానని మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన 'నవతెలంగాణ' చిట్‌చాట్‌లో మాట్లాడారు.

అసెంబ్లీ ఎన్నికల్లో 9 వ సారి పోటీ చేయబోతున్నారు...గెలుపు పట్ల మీ ధీమా ఏమిటి?

నా రాజకీయ ప్రస్థానంలో 5 సార్లు ఎమ్మెల్యే గా గెలుపొందగా మూడు సార్లు ఓడిపోవడం జరిగింది.రెండుసార్లు మంత్రిగా పని చేశాను.కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వకపోయినా తుంగతుర్తి నుండి స్వతంత్ర అభ్యర్థిగా నిచ్చెన గుర్తుపై పోటీ చేసి గెలవడం జరిగింది. ప్రస్తుతం జరిగే ఎన్నికలతో తాను 9 వ సారి ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నాను.ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ఈసారి సునాయాసంగా విజయం సాధిస్తాం.

మంత్రి జగదీశ్‌రెడ్డితో మూడోసారి పోటీ పడుతున్నారు... గెలుపు సాధ్యమేనా?

రెండు సార్లు కూడా మంత్రి చాలా స్వల్ప ఓట్లతో గెలిచారు.9 సంవత్సరాలుగా నియంత పాలనను సూర్యాపేట ప్రజలు చూశారు.నియోజక వర్గంలోని ప్రజలకు నరకం చూయించారు.పోలీస్‌స్టేషన్



మొదలుకుని ప్రజా కార్యాలయాలలో పనులు జరగలేదు. సామాన్య ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి క్యాంపు ఆఫీస్ పోతే వారికి కనీసం న్యాయము జరగలేదు.

సంక్షేమ పథకాల పట్ల మీ అభిప్రాయం?

బీఆర్ఎస్ నాయకులూ వారి వెంట వుండే వారే ప్రభుత్వ పథకాలను లబ్దిపొందారు.మంత్రి కనుసన్నల్లోనే దళితబంధు,ఎస్సీ,బీసీలోన్లు, పెన్షన్‌లు,గృహలక్ష్మి ,డబుల్ బెడ్ రూమ్‌లు అలాట్‌మెంట్లు జరిగాయి.సామాన్యుడు లబ్ది పొందలేదు.

పట్టణ సుందరీకరణ పట్ల మీ అభిప్రాయం?

పాత జాతీయ రహదారి విస్తరణ అవసరమే కానీ బాధితులకు నష్ట పరిహారం చెల్లిస్తే బాగుండేదీ.పేట సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయలు అవినీతి జరిగింది.అధికారులను చెప్పుచేతుల్లో పెట్టుకొని ఒకే కాంట్రాక్టర్‌కు కోట్ల రూపాయల పనులు కేటాయించి సామాన్య కాంట్రాక్టర్లను రోడ్డున పడేశారు.విలీన గ్రామాలను అభివృద్ధి చేయలేదు.

కాంగ్రెస్‌లో ఐక్యత సాధ్యమేనా... రమేశ్‌రెడ్డి కలిసి వస్తారా?

9 సంవత్సరాలు నుండి బీఆర్ఎస్ అధికార పాలనలో ప్రతి పక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పడ్డ బాధలు, సమస్యలు నాకు తెలుసు.రాజకీయ చదరంగంలో ఎవరి సత్తా వారిది. అధిష్టానం నిర్ణయం మేరకు టికెట్ వచ్చింది.తమ్ముడు రమేశ్‌రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొంటాం.విబేధాలను పక్కన పెట్టి ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది.అందుకోసమే ఘర్ వాపసి పిలుస్తోంది తమ్ముళ్లు తిరిగి పార్టీలోకి రండి.

ఆరు గ్యారెంటీల అమలు జరుగుతుందా?

సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చి మాట నిలుపుకున్నారని....అదే తరహాలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలతో పాటు ఇటీవలే ఖర్గే ప్రకటించిన మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని అమలు చేసి తీరుతాం.

అహంకారానికి..ఆత్మగౌరవానికి పోటీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో అహంకారానికి..ఆత్మగౌరవానికి మధ్య పోటీ జరుగుతుందని యాదవ సంఘం నాయకులు, ప్రయివేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదరబోయిన లింగయ్య అన్నారు.తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఎలిసోజు నరేష్ ఆధ్వర్యంలో 11వ వార్డుకు చెందిన యాదవ సంఘం సభ్యులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ అహంకారానికి.. ఆత్మగౌరానికి జరుగుతున్న ఈ పోరులో మేమంతా ఆత్మగౌరవం వెంటనే ఉంటామని తిరుమలగిరి పట్టణంలోని 311బూత్‌లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కాంగ్రెస్ రుణం తీర్చుకోవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.అనంతరం 200 మంది యాదవులు కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో వేల్పుల కిరణ్, బేతు సోమయ్య, వేల్పుల యాదగిరి, వేల్పుల సోమ కొండయ్య, బేతు పెద్దులు, వేల్పులలింగయ్య, నరసయ్య, వేల్పుల రమేష్, బేతుభిక్షం, బేతు చిన్న ఎల్లయ్య, బేతు సాంబయ్య, బేతు యాదగిరి, జి.కిరణ్, జి.తరుణ్, చిర్రబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మి విస్తృత ప్రచారం




నవతెలంగాణ-గరిడేపల్లి

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి ఆదివారం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ కోదండరాంపురం, రామచంద్రపురం, పొనుగోడు గానుగుబండ, కొండాయిగూడెం, సర్వారం, లక్ష్మీపురం, అబ్బిరెడ్డిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జనందిన్న మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఎవరికోసం జరిగిందో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరగగా క్రమేది అది వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రూపాంతరం చెందిందన్నారు. ఈ సందర్భంగా లక్షల ఎకరాలను పేదలకు పంచిపెట్టిన ఘనచరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఈ గ్రామంలో జూలకంటి రంగారెడ్డి ఆరిబండి లక్ష్మీనారాయణ ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం)బలోపేతం కోసం కృషి చేశారన్నారు. అందుకే ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు సిపిఎం పార్టీ జిల్లా నాయకురాలు ఏకలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్ మండల కమిటీ సభ్యులు నందిపాటి మట్టయ్య యానాల సోమయ్య అంబటి బిక్షం మండవ సైదులు ఎస్.కె మల్సూర్ బత్తిని రాములు లక్ష్మీనరసింహ చామకూరి వెంకటప్పయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500 వంటగ్యాస్ అందిస్తాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఐలయ్య ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. మండలంలోని కొల్లూరు గ్రామంలో బిర్లా. ఐలయ్య ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని చోక్లాతండా, పీర్యతండా,రుస్థాపురం,సూఖ్యతండా, పెద్దతండా, జైలుబాయి తండా,బాబులనాయక్తండా,రాంపూర్, సంగ్యతండా, జైతురంతండా, మామిడికుంటా,మల్యాపూర్, బిల్యజగ్య తండా,బద్ధుతండా, ముల్కలపల్లి.గ్రామాల్లో బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా గ్రామాల్లో గిరిజనులు,కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.తుర్కపల్లి మండలం వెంకటపురం గ్రామం నుండి గ్రామం నుండి బీఆర్ఎస్ తుర్కపల్లి మండలఉపాధ్యక్షుడు గోపాలపురం సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు పూలపల్లి.వెంకటేష్యాదవ్, గోపాలపురం గ్రామ ఉపసర్పంచ్ చిక్కుడు. ఆంజనేయులు కాంగ్రెస్లో చేరారు.ఈ సందర్భంగాఐలయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో పూలపల్లి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ గొంగిడి సునీత మహేందర్రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ.మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు,రూ.500 గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, రైతు భరోసా,పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు,వ్యవసాయ కూలీలకు వరి పంటకు రూ.500 బోనస్,ఇస్తామని.ఇలా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,యువ వికాసం,చేయుత,పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్‌తోనే పేదల అభివృద్ధి సాధ్యం



- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


నవతెలంగాణ-వలిగొండరూరల్

గ్రామాలలో పేద ప్రజల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరూర్, జంగారెడ్డిపల్లె, నరసాయగూడెం, నేమలి కాలువ, వేములకొండ, ఎం తుర్కపల్లి, ముద్దాపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలోని మహిళలు మంగళ హారతులతో పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ట హయాంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, నిరు పేదలకు ప్రభుత్వ భూములు, రైతులకు రుణ మాఫీ,ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ లాంటి సంక్షేమపథకాలు ఎన్నో అమలు చేశారని, ప్రస్తుత ప్రభుత్వం అమలుకాని హామీలు కురిపించి 9 సంవత్సరాల కాలంలో ప్రకటించిన సంక్షేమ పథకలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు పర్చడం లేదని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ చేతి గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. అనంతరం గోల్నేపల్లి చెందిన వారు, ఆరూర్ చెందిన యాదవులు 40 మంది, పహిల్వాన్ పురంకు చెందిన పలువురు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో కుంభం సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నుతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీల పద్మ, తుమ్మల సృజన, తుమ్మల యుగంధర్‌రెడ్డి, పసల జ్యోతి, బోళ్ల శ్రీనివాస్, బాథరాజు బాల్ నర్సింహ, పబ్బు ఉపేందర్ బోస్,బద్దం సంజీవరెడ్డి, గరిసె రవి, చిలుగురి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ, పిసాటి అంజి రెడ్డి, బుర్రనర్సింహ, పలుసం సతీష్, సుక్క ముత్యాలు,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి హత్యా రాజకీయాలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-మునగాల



హత్యా రాజకీయాలను ప్రోత్సహించి నర్సింహులగూడెంలో శవ రాజకీయాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. ఆదివారం నర్సింహులగూడెం, రేపాల, విజయరాఘవపురం, కృష్ణనగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత 20 ఎళ్ళుగా నర్సింహుల గూడెంలో అనేక మంది హత్యలకు గురైయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హత్యలకు కారకులెవరో ప్రజలు గమనించాలన్నారు. హత్యారాజకీయాలను ప్రోత్సహించే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ప్రజలు కష్టాల పాలు కా వద్దని సూచించారు. కారు గుర్తుపై ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పా ర్టీ నియోజ కవర్గ మాజీ ఇన్ చార్జి కన్మ తరెడ్డి శశిధర్ రెడ్డి,పార్టీ సీనియర్ నా యకులు సుంకర అజయ్ కుమార్, పా ర్టీ మండల అద్యక్షులు తొగరు రమేష్, తాడువాయి సింగిల్ విండో చైర్మన్ తొ గరు సీతారాములు,గన్నా నర్సింహారా వు,వీరంరెడ్డి లింగారెడ్డి, నర్సింహుల గూడెం సర్పంచ్ ప్రమీల మంగయ్య, నా యకులు తుపాకుల బాస్కర్, ఆయా గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసి పాల్గొ న్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీలో వేగం పెంచాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ నెల 22 నాటికి ఇంటింటా ఓటర్ స్లిప్పులు పంపిణీ ప్రక్రియ పూర్తి స్థాయిలో జరగాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం నాలుగు నియోజక వర్గాల ఆర్ఓ లు,ఏఆర్ఒలతో పాటు అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, వెంకట్‌రెడ్డిలతో వెబెక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని నియోజక వర్గాలలో ఓటర్ స్లిప్పులు పంపిణీ ప్రక్రియ మరింత వేగం పెంచి వచ్చే 22 తేదీ నాటికి పూర్తి చేయాలని సూచించారు.ప్రతి నియోజకవర్గంలో సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ రోజున వికలాంగులు, అంధులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సూచించినా నిర్దిష్టమైన ప్రణాళికతో అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలని సూచించారు. ముఖ్యంగా అంధులు, ముగా, చెవిటి వారికి ఇప్పటికే ఓటింగ్ పై అన్ని నియోజక వర్గాలలో మాస్టర్ ట్రైనర్స్ తో ప్రత్యేక తర్ఫీదు ఇచ్చామని తెలిపారు. అన్ని నియోజక వర్గాలలో 16739 మంది వికలాంగులు,అలాగే అంధులు 2113 మంది, చెవిటి మూగ వారు 1814 మంది ఉన్నారని ఇప్పటికే 1201 పోలింగ్ కేంద్రాలలో 728 వీల్‌చైర్స్ అందుబాటులో ఉంచాలన్నారు.ఈ వెబెక్స్‌లో డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, తహశీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తాం

- ప్రచారంలో గాదరి సతీమణి కమల

నవతెలంగాణ-అర్వపల్లి



అవకాశం ఇవ్వండి.. తుంగతుర్తి నియోజకవర్గం రూపురేఖలను మార్చగల సత్తా తన భర్త బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగాదరి కిశోర్‌కుమార్ ఉందని గాదరికిశోర్‌కుమార్ సతీమణి గాదరి కమల ఓటర్లను అభ్యర్థించారు.ఆదివారం ఆమె మండలకేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ గ్యారెంటీ హామీలను సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు, మాజీ ఎంపీపీ దావుల మనీషా, సర్పంచ్ భైరబోయిన సునీత రామలింగయ్య, కుంభంఉషారాణి, దబ్బేటి జ్యోతిరాణి,జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మొర్రిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్య, ఓర్సు వెంకన్న పాల్గొన్నారు.

అమ్మా వందనం..కారు గుర్తు మర్చిపోవద్దు



నవతెలంగాణ-బొమ్మలరామరం

అమ్మ.. తల్లి రెండు చేతులు పెట్టి దండం పెడుతున్న... కారు గుర్తును మర్చిపోవద్దు. మళ్లీ భారీ మెజార్టీ ఇవ్వాలని బొమ్మలరామారం మండలంలోని పెద్ద పర్వతాపుర్ గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి గొంగడి సునీత ప్రచారం చేస్తూ వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అవకాశవాద పార్టీలను ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు

నవతెలంగాణ-చిలుకూరు



అవకాశవాద బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు అన్నారు. ఆదివారం మండలంలోని కొండాపురం గ్రామంలో ఆ పార్టీ మండల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) అభ్యర్థి ప్రజా ఉద్యమకారుడు ప్రజల మనిషి మట్టిపల్లి సైదులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. అసెంబ్లీకి ప్రజల కోసం ప్రజల పక్షాన మాట్లాడే వ్యక్తులను పంపించాలని కోరారు. ఈ రాష్ట్రాన్ని దేశాన్ని రక్షించుకోవాలి అంటే అవకాశవాద బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి ఇంటికి పంపించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా పార్టీల ఎమ్మెల్యేలు వైన్స్ మైన్స్ మట్టి మాఫియాల వంటి వాటిని ప్రోత్సహిస్తూ రానున్న తరాలకు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. జరుగుతున్న కోదాడ అసెంబ్లి అభ్యర్థి మట్టిపల్లి సైదులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జై నరసింహ రావు సత్యనారాయణ, మండల కార్యదర్శి నాగాటి చిన్న రాములు, బత్తిని వెంకటయ్య, నారసాని వెంకటేశ్వర్లు, గద్దపాటి కిరణ్, యాదాల వీరస్వామి, రాములు, భాష సూరి పాల్గొన్నారు.

సీఎం సభలతో బీఆర్ఎస్‌పై ప్రజలకు విశ్వాసం పెరిగింది

- కాంగ్రెస్ మేనిఫెస్టోలో పసలేదు
- 21న మధ్యాహ్నం 3 గంటలకు సూర్యాపేటలో సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాదసభ
- సభాస్థలిని పరిశీలించిన మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీఎం కేసీఆర్ సభలతో బీఆర్ఎస్‌పై ప్రజలకు విశ్వాసం పెరిగడంతో పాటు నమ్మకం కుదిరిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 21న సూర్యాపేటలోని ఈనాడు కార్యాలయం ఎదురుగా, నూతన వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తలపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభాస్థలిని ఆదివారం ఆయన పరిశీలించారు. సీఎం రాకతో ఆయన మాటలను వినడానికి స్వచ్ఛందంగా తరలిరానున్న వేలాదిమంది ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రాక కోసం సూర్యాపేట ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలపడమే కాకుండా, సూర్యాపేట అభివృద్ధి కోసం ఏం చేస్తామనే విషయాన్ని, బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు సీఎం కేసీఆర్ వివరిస్తారని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సీఎం పాల్గొన్న తొమ్మిది బహిరంగ సభలతో బీఆర్ఎస్ కు ఆదరణ పెరిగిందని పేర్కొన్నారు. పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్ నాయకుల ముఖాలలో ఫ్రస్టేషన్ కనబడుతుందన్నారు.

మండలంలో పైళ్ల విస్తృత ప్రచారం



నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని నందనం, నమాత్ పల్లి, ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో ఆదివారం భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ళ శేఖర్‌రెడ్డి విస్తృతంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచిన నాకు మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపైన వేసి ఆశీర్వదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు జక్కా కవిత రాఘవేందర్ రెడ్డి, కడమంచి ప్రభాకర్, గాదె యశోద, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓం ప్రకాష్ గౌడ్, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్,నల్లమాస రమేష్ గౌడ్,చందుపట్ల రాజేశ్వరరావు అబ్బగాని వెంకట్ గౌడ్, గాదే ఆంజనేయులు, సబర్ కార్ వెంకటేష్, పుట్ట వీరేశం, చింద మల్లికార్జున్,బిఆర్ఎస్ నాయకులు రాంపల్లి కృష్ణ,ఎల్లంల బాల మల్లేశ, కంబాలపల్లి ఆంజనేయులు,చీర ఐలయ్య, చింతల శంకర్, చింతల దేవేందర్, కిషన్,మట్ట ధనుంజయ్ గౌడ్,నాగేల్లి రమేష్,గ్రామ శాఖల అధ్యక్షులు కళ్లెం రంగయ్య,బబ్బురి రమేష్ గౌడ్,పెద్దింటి నరసింహారెడ్డి,చుక్క పద్మయ్యలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నేతలు



నవతెలంగాణ-చండూరు

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఓటమే ధ్యేయంగా బీఎస్పీ రాష్ట్ర నాయకులు పెండెం ధనుంజయ్య నాయకత్వంలో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వందలాది మంది బీఎస్పీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు భీమగాని మహేశ్వర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. బీఎస్పీ నాయకులకు అండగా ఉంటామని తెలిపారు. బీఫామ్ తెచ్చుకున్న అభ్యర్థులను పోటీనుండి తప్పించడం ఏం నైతికత అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని ఓడించాలని పిలుపునిచ్చారు. డబ్బుతో ఏదైనా చేయవచ్చు అనే అహంకారంతో ఉన్న కోమటిరెడ్డి బ్రదర్స్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో ఎ.పృధ్వీరాజ్, హరిష్,పందుల సురేష్,నారపాక సైదులు, ఏలే చంద్రశేఖర్, గాదేపాక లింగయ్య, అద్దుల యాదయ్య, శివ,లక్ష్మన్, రమేష్, జనార్ధన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్ గౌడ్, భీమగాని మహేష్ గౌడ్, బొమ్మర బోయిన వెంకన్న కోడి వెంకన్న, ధశరధ పాల్గొన్నారు.

కోదాడలో ఎర్రజెండా ఎగరడం ఖాయం

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపెల్లి సైదులు



నవతెలంగాణ-మునగాల

కోదాడ నియోజకవర్గంలో ఎర్రజెండా ఎగరటం ఖాయమని కోదాడ నియోజ కవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం మండలంలోని కొక్కిరేణి, గణపవరం, మునగాల, తిమ్మారెడ్డి గూడెం, బరాకత్ గూడెం, ముకుందాపురం, ఆకుపాముల, నరసింహపురం, కోదండ రామాపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ పేదల జీవితాల్లో మార్పు రావడం లేదన్నారు. దానికి ప్రధాన కారణం ప్రజలు కమ్యూనిస్టు పార్టీలను ఎన్నుకోని కారణంగా పేదల బ్రతుకులు మారటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పేదల బతుకులు మారా లంటే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సిపిఎం అభ్యర్థినైన తనను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కోట రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, బెల్లం కొండ సత్యనారాయణ, వట్టెపు సైదులు, మిట్టకడుపుల ముత్యాలు, బెల్లం కొండ వెంకటేశ్వర్లు, వీరబోయిన రవి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య మండల కమిటీ సభ్యులు రావులపెంట వెంకన్న,సైదులు, కిన్నెర వెంకన్న బచ్చ ల కూర స్వరాజ్యం, ఆరే రామకృష్ణారె డ్డి, షేక్ సైదా పాల్గొన్నారు.

పతి గెలుపు కోసం సతి ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్ గెలుపు కోసం ఆయన సతీమణి గాదరి కమల ఇంటింటి ప్రచారం చేస్తూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు తెలియపరుస్తూ ఇంతకుమించి అభివృద్ధి సంక్షేమాలతో పరిపాలన కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని రాజశేఖర్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ స్నేహలత, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీలత, గ్రంథాలయ చైర్మెన్ సురేందర్, వార్డు అధ్యక్షులు సత్యనారాయణ, బూత్ ఇన్‌చార్జిలు వీరన్న, జంపాల వెంకన్న, ఏలే శ్రీనివాస్ నిర్వహించారు.



ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ప్రశ్నించే గొంతుకలైన కమ్యూనిస్టులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని సీపీఐ(ఎం) నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. ఆదివారం ఉదయం డాక్టర్స్ కాలనీ గొల్లగూడెం, క్రాంతి నగర్, ఆర్టీసీ కాలనీ, పద్మావతి కాలనీ, శ్రీనివాస కాలనీలలో, సాయంత్రం పద్మనగర్, ఆర్జాల బావి, మర్రిగూడ, చర్లపల్లిలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో ఏకపక్షంగా పరిపాలన చేస్తున్న కేసీఆర్ ప్రతిపక్షం లేకుండా నియంతృత్వం పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు కార్మికులకు కనీస వేతనాలు అందించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నలగొండ నియోజకవర్గానికి సాగు, త్రాగునీరు అందాలంటే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఒకటే ఏకైక మార్గం అని కమ్యూనిస్టులు అనేక పోరాటాల నిర్వహించి సాధించిన ఘనత సిపిఎం దే అన్నారు. నేడు ఓటర్లను డబ్బులు, మద్యం పోసి ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నీతికి, అవినీతికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో నిజాయితీగా ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న సిపిఎం సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా సీనియర్ నాయకులు ఉట్కూర్ నారాయణరెడ్డి, పట్టణ కార్యదర్శి ఎండి. సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ ,పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, మారగోని నగేష్, గంజి నాగరాజు, గాదే నరసింహ, పాక లింగయ్య భూతం అరుణ, కుంభం లక్ష్మమ్మ, రాము, కార్తీక్, వంగర సత్తయ్య, బుచ్చి రాములు, మంజుల, సునీత, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు 80 సీట్లు ఖాయం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్రంలో కాంగ్రెస్ 80 సీట్లతో అధికారంలోకి రావడం ఖాయమని నలగొండ పార్లమెంట్ సభ్యుడు హుజూర్నగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పెన్షనర్ పారుపల్లి చంద్రశేఖర్ తల్లి సత్యవతి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెన్షనర్ల కోరికలు అన్నిటిని తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య కొప్పుల వీరారెడ్డి కేబీఎన్ మూర్తి ఎంఎస్ ఎన్ రాజు లక్ష్మారెడ్డి పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టులను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కష్టజీవుల హక్కుల కోసం పనిచేసే కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. ఆదివారం చిట్యాల మండల కేంద్రంలో వివిధ వార్డులలో సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ తనను గెలిపిస్తే అసెంబ్లీలో ప్రజల గొంతుగా నిలుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, గుడిసె లక్ష్మీనారాయణ, మెట్టు నర్సింహ, మెట్టు పరమేష్,రాచకొండ శ్యాం సుందర్, మేడి సుగుణమ్మ,మాదరబోయిన వెంకన్న,నెలికంటి నర్సింహ, బూరుగు గోపి,లోడె విష్ణుమూర్తి యం డి జహంగీర్, జిట్ట రమాదేవి,పాల బాలనర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సునీత గెలుపు కోరుతూ బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ,మండల, నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీతని గెల్పించాలని కోరుతూ, ఎన్నికల తేదీ ప్రకటించిన నాటినుండి బీఆర్ఎస్ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సునీత గెలిచే వరకు తగ్గేదేలే అని శపథం చేస్తున్నారు.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ శాసనసభ్యులు బూడిద.భిక్షమయ్యగౌడ్,సుధగాని.హరి శంకర్‌గౌడ్, మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌మోత్కుపల్లి.జ్యోతి ప్రవీణ్,వైస్‌చైర్మెన్ పోరెడ్డి. శ్రీనివాస్, మోట కొండూరు ఎంపీటీసీ పల్లావెంకట్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ ఇల్లెందుల. మల్లేశం, నియోజకవర్గ నాయకులు కర్రె వెంకటయ్య, గడ్డమీద. రవీందర్,గాదెపాక నాగరాజు,కోటగిరి అంజనేయులు, వెంకట పాపిరెడ్డి, అయిలి కృష్ణ, వారి అనుచారులు పనిచేస్తున్నారు. చాప కింద నీరులా సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి అభివృద్ధిని వివరిస్తున్నారు. మరో వైపు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసీసీబీ చైర్మెన్ గొంగిడి. మహేందర్‌రెడ్డి అనదైన శైలిలో నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్య నాయకులతో చర్చలు జరుపుతూ లాబీయింగ్ నిర్వహిస్తున్నారు.గెలుపు ఆవశ్యకత గురించి వివరిస్తున్నారు. ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో మండల అధ్యక్షులు గంగుల. శ్రీనివాస్, రచ్చ. రామ్‌నర్సయ్య, ఆలేరు పట్టణంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, పుట్ట. మల్లేశం నేతృత్వంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి.శంకరయ్య,వైస్ చైర్మన్ మొరిగాడి.మాధవి వెంకటేష్, జిల్లా ఆర్టిఐ సభ్యులు పంతం. కృష్ణ, గ్రంధాలయాల డైరెక్టర్ ఆడెపు. బాలస్వామి, ఆత్మ చైర్మన్, జల్లి.నరసింహులు, కలుగీత



పారిశ్రామిక సహకార సంఘం చైర్మెన్, ఘనగాని. శంకర్‌గౌడ్, బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ, ఏఎంసీ డైరెక్టర్ కుండే.సంపత్,మరో డైరెక్టర్ పత్తి. వెంకటేష్,సీనియర్ నాయకులు తునికి. రామారావు, కర్రె. అశోక్, ఎండి. మదర్,పట్టణ ఉపాధ్యక్షులు బిజన. బాలరాజు, ఎస్.సంతోష్, కె. మల్లేష, సీసా. ప్రవీణ్, ఫయాజ్, సాయి గూడెం రెండో వార్డులో, దయమని దేవదానం, వార్డు కౌన్సిలర్లు బెతి. రాములు, బహదూర్‌పేటలో రాయపురం. నరసింహులు, దాసి. నాగలక్ష్మి సంతోష్,మొర్తల. సునీత రమణారెడ్డి, కందుల. శ్రీకాంత్, జూకంటి. శ్రీకాంత్, కౌన్సిల్ సభ్యులు సిసా.రాజేష్, బింగి. రవి లత, ఎమ్ డి. రియాజ్,కోనాపురం. నాగరాజు,కిషన్, ఆయా వార్డులలో , వార్డు అధ్యక్షులు, విద్యార్థి, యువజన విభాగం సభ్యులు, గనగాని. నరసింహులు, సీస. సత్తయ్య ,బాలరాజు, మండలంలోని గ్రామాలలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా పని చేస్తున్నారు.పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని .మల్లేశం,మాజీ సర్పంచ్ అరె. రాములు, ఏఎంసీ డైరెక్టర్, కోరుకోకుల. కిష్టయ్య, వైస్ ఎంపీపీ గాజుల. లావణ్య వెంకటేష్, సీనియర్ నాయకులు కందుల. శంకర్ కందుల. రామన్, తిరుపల్లి . చక్రధర్ రెడ్డి, కోలనుపాక గ్రామంలో సర్పంచ్ ఆరుట్ల. లక్ష్మీప్రసాద్ రెడ్డి,ఉప సర్పంచ్. మామిడాల. అనిత అంజయ్య,రాఘవపురం సర్పంచ్, బక్క. రాంప్రసాద్,శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల.నవ్య. శోభన్ బాబు,మందన పల్లె గ్రామ సర్పంచ్ కోటగిరి పండరి,గుండ్లగూడెం ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, టంగుటూరు ఎంపీటీసీ జూకంటి. అనురాధ అనిల్,గ్రామ శాఖలు శారాజుపేట, తూర్పు గూడెం, గొలనుకొండ, కొల్లూరు,పటేల్ గూడెం, గ్రామ శాఖలు , తిరుపల్లి.బాపురెడ్డి, మారపాక భిక్షపతి, కోతం.శ్యామ్, మామిడాల. నరసింహులు, పరదే.సంతోష్, అరె. మల్లేశం, అరె.పాండు, మైదం రంగయ్య, పంతుల. రాములు, వడ్ల అంజయ్య, మధు.చౌడబోయిన. శ్రీనివాస్ ,ఉపలి .రాజు బండ. జాంగిర్, కలిసి, ఎమ్మెల్యేగా మూడోసారి గొంగిడి. సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ భుజస్కందాలపై బాధ్యత వేసుకొని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేగా సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మెన్ గొంగిడి. మహేందర్రెడ్డి సహకారంతో చేపట్టిన పనులు, చేసిన అభివృద్ధిని వివరిస్తున్నారు. ప్రజాదర్బార్ ద్వారా అనేక సమస్యల పరిష్కారాన్ని శ్రీకారం చుట్టారంటున్నారు. పేరుకుపోయిన, నిలిచి పోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తుందని తెలియజేస్తున్నారు. ఆత్మకూరు, గుండాల, మోట కొండూరు, ఆలేరు, యాదగిరిగుట్ట తుర్కపల్లి బొమ్మలరామారం, రాజపేట మండలాల వారీగా ప్రాంత ముఖ్య నాయకులు, ఉద్యమ ములో సుదీర్ఘంగా పనిచేసిన పాత క్యాడర్ సైతం సునీత గెలుపు కోసం రంగంలోకి దిగింది. ఇటీవల మండలంలోని కొందరు సర్పంచులు కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, భయ పడేది లేదని, ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని కార్యకర్తలు, నాయకులు చెబుతున్నారు.

పట్టణ అభివృద్ధి కోసం సీపీఐ(ఎం)ను గెలిపించాలి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ అభివృద్ధి కావాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణకేంద్రంలోని రాంనగర్, ఎల్బీనగర్ వార్డులలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేండ్లకాలంలో బీఆర్ఎస్ భువనగిరి అభివృద్ధిని మరిచి ప్రజలను మోసం చేసిందన్నారు.కనీసం పేద విద్యార్థులు చదువుకోవడం కోసం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదని విమర్శించారు.పేద ప్రజలు వైద్య సదుపాయాల నిమిత్తం కోసం వేల రూపాయలు ఖర్చుపెట్టి హైదరాబాద్‌కు వెళు న్నారన్నారు.భువనగిరి పట్టణంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ నెరవేరులేదని వారన్నారు. కేవలం హామీలు ఇచ్చినప్పటికీ అవి నెరవేర్చకుండా ప్రజలను మోసం



చేశారన్నారు.కాంగ్రెస్,బీజేపీలు బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తూ పేదలకు సరైన పాలన అందించకుండా ముందుకెళ్తున్నారని తెలిపారు. ప్రజల కోసం పోరాడే వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.అవకాశవాద రాజకీయ బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లను ఓడించాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయకృష్ణ, తుర్కపల్లి మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, బొమ్మలరామారం మండల కార్యదర్శి శ్రీశైలం,సీపీఐ(ఎం) నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు బందేల ఎల్లయ్య, వనం రాజు, కల్లూరి నాగమణి, మాటూరి కవిత, బోడ భాగ్య, వనం గిరి, మాటూరి సుశాంత్, స్వరూప పాల్గొన్నారు.

పైళ్ల గెలుపు కోసం ఎడ్ల సత్తిరెడ్డి ప్రచారం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో ఆదివారం మాజీ సింగిల్‌విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం రావాలన్న పునరావాసం కేంద్రంలో పూర్తి డెవలమెంట్ కావాలన్నా పైళ్ల శేఖర్‌రెడ్డి గెలవాలని..కేసీఆర్ సీఎం కావాలన్నారు.కాంగ్రెస్ గెలిస్తే నష్టపరిహారం చెల్లించడం మరింత ఆలస్యమవుతుందన్నారు.వలసెల్లిన గ్రామస్తులకు ప్యాకేజీ ఇప్పించడానికి పైళ్లతో మాట్లాడి అందరికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుత శారదా



ఆంజనేయులుయాదవ్, ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దొంకేన ప్రభాకర్‌గౌడ్, వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్, జూపల్లి నర్సింహ, నకేరికంటి బాలయ్య, కుశంగల సత్యనారాయణ , కౌఅప్షన్ సభ్యులు దొంకేన అశోక్, జిన్ననర్సింహ, ఉడుత కవిత, యూత్ అధ్యక్షులు ఎండి బాబా, పాలసంఘం చైర్మెన్ గజ్జి నర్సింహ, పాలసంఘం మాజీ చైర్మెన్ జిన్న నర్సింహ, ఎడ్ల లింగారెడ్డి, పిన్నెం సాగర్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్న ప్రజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీఎం కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా మూడోసారి ప్రజలు కోరుకుంటున్నారని, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని మంతపురి గ్రామంలో ఆదివారం బూడిద ఆధ్వర్యంలో దంతురి. కమలాకర్, నోముల. లక్షణ్, పల్లె.రాజు, కళ్లెం. నాగేష్, చెక్క. శేఖర్ పల్లె . నాగరాజు, చెక్కిళ. కాటం, చిక్క.నగేష్, జూపల్లి.సతీష్, కోరుటూరి. సాయి , కోరుటూరి. వెంకటేష్, మరగని. సత్తయ్య బీఆర్ఎస్‌లో చేరారు.వారికి బూడిద కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మంతపురి గ్రామ శాఖ అధ్యక్షులు దంతురి.పరుశరామ్‌గౌడ్, సీనియర్ నాయకులు కందుల.శంకర్, చెక్కిళ. రవిగౌడ్,పారుపల్లి. లావణ్య నర్సయ్య, చెక్క. సూర్యం, దంతురి వెంకటేష్, కోరుటూరి.భిక్షపతి తదితరులు పాలొగొన్నారు.

పాలకుల నిర్లక్ష్యమే వెనకబాటుకు కారణం

నవతెలంగాణ-గుండాల

నాలుగు మండలాలకు కేంద్రంగా ఉన్న మోత్కూరు మండలం,సాగునీరు,విద్య,వైద్యపరంగా,వెనుక బాటుకు పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు.మోత్కూరు పట్టణ కేంద్రంలోనీ సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.దశాబ్దాలు గడుస్తున్నా ప్రభుత్వాలు,పాలకులు మారుతున్నా, మోత్కూరు, ఆత్మకూరు,అడ్డగూడూరు మండలాలకు సాగునీరు అందించే బునాదిగానీ కాల్వ పనులు పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని,కాల్వను పూర్తిచేసి మూడు మండలాలకు సాగునీరందించాలని అఖిల పక్షం అధ్వర్యంలో నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావును కలిసి విన్నవించినా ఫలితం లేదన్నారు.అవకాశవాద,స్వార్థ రాజకీయ ప్రయోజనాలే తప్ప,ప్రజా సమస్యలపై నాయకులకు చిత్తశుద్ధిలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్,దాడిపల్లి ప్రభాకర్,కొంపల్లి ముత్తమ్మ,ఏన్నం వెంకట్‌రెడ్డి,కొంపల్లి గంగయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం ఆపార్టీ ఆరు గ్యారంటీ కార్డుల ఇంటింటి కార్యక్రమం యాదగిరిగుట్ట మండలం రామాజిపేట, అహ్మద్ నగర్ గ్రామాలలో ఆదివారం, ఎన్నికల ప్రచారం నిర్వహించారు.బీర్ల ఐలయ్య కూతుళ్లు అరుంధతి, శృతిలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ స్కీములను, పార్టీ మేనిఫెస్టోను,50 ఏండ్లలో పార్టీ చేసిన అభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వమని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కుండె సిద్ధులు, గ్రామ ఉప సర్పంచ్ వీరవెళ్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నరేష్, సీనియర్ నాయకులు శంకర్, యాదగిరి, శ్రీశైలం, జహంగీర్, నరేశ్, ఆరె మధు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి.ఆదివారం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి డీసీసీబీ చైర్మన్



గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మూట కొండూరు మండలం ఈకుర్తి నుండి ఓర్సు కొమరయ్య, బోడ యాదగిరి,కందుల మత్స్యగిరి, మోటకొండూరు మండలం మాటూరు నుండి వాకిటి శ్రీనివాస్‌రెడ్డి,వాకిటి మధుసూదన్‌రెడ్డి,వాకిటి దిలీప్,బొమ్మలరామవరం మండలకేంద్రం నుండి మల్లెబోయిన బాలయ్య, రాసాల మల్లేష్, మోటకొండూర్ మండలకేంద్రం నుండి హమాలీ సంఘం నాయకులు నల్ల ఉపేందర్ బొట్ల హరికుమార్, వంగపల్లి ఉప్పలయ్య, కొంపెల్లి పరుశురాం, గోపిరాజు, బొమ్మలరామారం మండలం చీకటిమామిడి నుండి కన్నే సత్యనారాయణ దండు అమరేందర్,రాజపేట మండలం కుర్రారం నుండి రాగుల కవిత, నంద శ్రీలత, రాగుల మేఘమాలచ రాజపేట మండలం చల్లూరు నుండి మీస సత్యం, మీస బాలయ్య, దొడ్డి రాములు తదితరులు ఉన్నారు.

కొండమడుగు నర్సింహను ఎమ్మెల్యేగా గెలిపించండి



నవతెలంగాణ-వలిగొండరూరల్

35 ఏండ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహిస్తున్న కొండమడుగు నర్సింహకు ఓటేసి గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలంరెడ్డి కోరారు. సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ గెలుపును కోరుతూ పహిల్వాన్‌పురం గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై వ్యవసాయ కూలీల సమస్యలపై, రైతుల సమస్యలపై ,దళితుల సమస్యలపై పోరాడుతున్న నర్సింహను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)శాఖ సహాయ కార్యదర్శి రాగిరు కృష్ణస్వామి, నాయకులు రేపాక ముత్యాలు, బంధారపు ధనంజయ, వీరస్వామి, వట్టిపల్లి చంద్రయ్య, వనగంటి స్వామి పాల్గొన్నారు.

నా ఓటు కారుకే బిడ్డ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు.ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజు జక్కుల మల్లయ్యను ఓటు అడగగానే నా ఓటు కారుకే బిడ్డ.. పెద్ద కొడుకు కేసీఆర్‌కు అని నవ్వుతూ సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధులు, రాంగోపాల్ రెడ్డి, మహమ్మద్ హబీద్, బాషమైన స్వామి,కొమ్ము పాండు స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటును వినియోగించుకువాలి

నవతెలంగాణ-భువనగిరి

ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జైహింద్ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ విజ్ఞప్తి చేశారు.ఆదివారం స్థానిక హైదరాబాద్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ఓటు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యము మానవత్వ సమాజం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం భారతదేశంలో ఉందని తెలిపారు.ఓటు అనేది మీ హక్కులను,భవిష్యత్‌ను మార్చే శక్తి ఉందన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ రీజియన్
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

కుంభం గెలుపు కోసం యువత పాదయాత్ర

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పోచంపల్లి పట్టణంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్ ఆధ్వర్యంలో 40 మందితో పోచంపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహం నుండి పడమటి సోమారం గ్రామంలోని లింగ బసవేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు.పాదయాత్రను అనిల్‌కుమార్‌రెడ్డి



తనయుడు కుంభం శ్రీరామ్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.భువనగిరి నియోజకవర్గ ప్రజలకుతమపై ఉన్న అపారమైన నమ్మకం వెలకట్టలేదన్నారు.ఈ సారి 40 ఏండ్ల చరిత్రను తిరగరాస్తూ భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకు..

- **ఇంటింటి ప్రచారంతో హోరెత్తిస్తున్న మండల అగ్రనాయకులు**
- **గాదరి గెలుపు ఖాయం అంటున్న అభిమానులు**

నవతెలంగాణ-మద్దిరాల

మద్దిరాల మండలంలో కారు ఎన్నికల ప్రచారం జెట్ స్పీడ్‌గా దూసుకెళ్తుంది.ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో కిశోర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా మండలంలోని అగ్ర నాయకులు ఇంటింటి ప్రచారంతో హోరెత్తిస్తున్నారు.బీఆర్ఎస్ విడుదల చేసిన మేనిఫెస్టోతో పాటు పదేండ్లుగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రచారం చేస్తూ గాదరి కిశోర్‌కుమార్ ను మూడోసారి గెలిపిస్తే మండలం ఏవిధంగా అభివృద్ధి చెందుతుందో వివరిస్తూ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

మండలం అభివృద్ధి చెందాలంటే కిశోర్‌కుమారే గెలువాలి

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి

నూతనంగా ఏర్పాటైన మద్దిరాల మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే గాదరి కిశోర్ కుమార్ మూడవ సారి గెలిపించాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి మండలంలోని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల పైన పూర్తి అవగాహన ఉన్న నాయకుడు ఎమ్మెల్యే గాధరి కిశోర్ కుమార్ అని, ఇప్పటికే మండలం అభివృద్ధి చెందిందని,పూర్తి స్థాయిలో చెందాలంటే కిశోర్‌కుమార్ గెలుపు అవశ్యక మన్నారు.దీనిని ప్రజలు గుర్తించి గాదరిని మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కారు గుర్తుకు ఓటేయాలి.. బీఆర్ఎస్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్ అన్నారు.తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 10,11వ వార్డులలో గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటిప్రచారం నిర్వహించారు.పదేండ్లలో గాదరి చేసిన అభివృద్ధి, సంక్షేమపథకాలను ప్రజలకు తెలియపరుస్తూ, ఇంతకు మించి మంచి సంక్షేమపథకాలతో ముందుకు పోవాలంటే మూడోసారి మళ్లీ కారు గుర్తుకు ఓటు వేసి గాదరిని మెజారిటీతో గెలిపించుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాలబిందెల సుభాష్ పాల్గొన్నారు.



'పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపిస్తాం'



నవతెలంగాణ-భువనగిరి

బీఆర్ఎస్ భువనగిరిఅభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపిస్తామని మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు పేర్కొన్నారు.ఆదివారం భువనగిరి శాసనసభ్యులు అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో ఆయన బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణము పైళ్ల శేఖర్‌రెడ్డి వల్లనే అభివృద్ధి జరిగిందన్నారు.ప్రతి వార్డులో మురుగు కాలువలు రోడ్ల సమస్య వీధి దీపాల సమస్య పరిష్కారం అయిందన్నారు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు పథకాలు ప్రజలకు ఆసరాగా నిలిచాయన్నారు.పార్టీలో చేరిన వారిలో నాయకులు ఈర్ల వెంకటేష్, బర్గె శంకర్, తుపాకుల శ్రీనివాస్, మేడబోయిన రాము, ఎర్రబోయిన శ్రీనివాస్, మర్రిపల్లి వెంకటేష్, యాట మైసయ్య పాల్గొన్నారు.

తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి: రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.కుంట్లగూడెం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పర్సగోని పాండు, ప్రధాన కార్యదర్శి వల్లకాటి అనిల్‌కుమార్, కోశాధికారి ఏపూరి శేఖర్ బీఆర్ఎస్ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు వల్లకాటి రమ్య,ఈపూరి కల్పన,మిర్యాల శ్రీనివాస్ కర్నాటి గిరి,బాలవిటల్,సీత మధు ఆధ్వర్యంలో దాదాపు బీఆర్ఎస్‌కు చెందిన 40 కుటుంబాలు రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్‌ను గద్దెద్దించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెలగ రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, వల్లకాటి రామచంద్రం, గుండు నరసింహ, భోగ అంజన్‌దాస్, గుండు పరమేష్ పాల్గొన్నారు

నోటు చుట్టూ ఓటు

మొదటి పేజీ తరువాయి...

కొద్దోగొప్పో ఖర్చు చేయాలి.ప్రచార రథాలు, కుల సంఘాలు కార్మికసంఘాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ వారికి బిర్యానీలు,దావతులు ఇస్తూ మంచిగా చేసేందుకు పెద్దఎత్తున ఖర్చు చేస్తుంటారు. బహిరంగ సభలకు జనాల్లో తరలించడంలో ప్రదర్శనలు ర్యాలీలు రోడ్షోలు చేసేటప్పుడు జై కొట్టించుకునేందుకు పెద్దఎత్తున డబ్బు ఖర్చు చేస్తున్నారు. పోలింగ్ బూత్‌లవారీగా కార్యకర్తలతో ప్రచారం చేయించుకుని ఖర్చు చేస్తున్నారు.ఇదంతా ఒక భాగం అయితే ఓట్లు వేయించుకునేందుకు అభ్యర్థులు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇప్పుడైతే ఓటర్లు ముందుగానే ఓటుకు రేటు నిర్ణయించి అభ్యర్థి నుండి వసూలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటుకి ఇంత ఇస్తేనే ఓటు వేస్తామని ఖరాఖండిగా చెబుతున్నారు. ఓటుకు రూ.2వేల నుండి రూ.5వేల వరకు అవసరమైతే కాస్ట్లీ ఓట్లకు అయితే రూ.10వేల నుంచి రూ.50 వేల వరకు కూడా ఇచ్చేందుకు బూర్జువాపార్టీలు అభ్యర్థులు వెనకాడడం లేదు.చివరకు ఆ పార్టీల అభ్యర్థులు ఒక్కొక్కరు రూ.20 నుండి రూ.100 కోట్ల వరకు కూడా ఖర్చు పెడుతున్నట్టు సమాచారం. గతేడాది జరిగిన మునుగోడు ఉపఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీ అభ్యర్థులు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు.ఇప్పుడు కూడా అన్ని నియోజకవర్గాలలో కోట్ల రూపాయలు ఎన్నికలు ఖర్చు చేస్తున్నారు.

నిజాయితీ గల పార్టీలకు ఆదరణ కరువు

ప్రజాస్వామ్యాన్ని కాపాడడం.. ప్రజలకు స్వచ్ఛమైన సేవలు అందించాలని వామపక్ష ప్రజాతంత్ర లౌకికవాద పార్టీలకు ప్రస్తుతం ఆదరణ కరువు ఆవుతుంది.నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్నప్పటికీ ఎన్నికలు వచ్చేసరికి వీరిని ప్రజలు దూరం పెడుతున్నారు.తమ అవసరాలకు అలాంటి పార్టీలను వాడుకొని చివరకు ఎన్నికల రాగానే డబ్బులు ఇచ్చే పార్టీలకు దాసోహం పలుకుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. దీంతో నిజంగా ప్రజల మధ్య ఉండే నాయకులకు స్థానం లేకుండా పోతుంది. డబ్బులు ఉంటే చాలు రాజకీయాల్లో పదువులు పొందవచ్చని పారాషూట్ నాయకులు వలస వస్తున్నారు.చివరికి వాళే గెలిచి చేసిన ఖర్చులకు పదింతలు రెట్టింపు సంపాదించుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులు డబ్బులు ఖర్చు పెట్టలేకపోవడంతో ప్రజల నుండి వారికి ఆదరణ కరువై చట్టసభలో అడుగుపెట్టే పరిస్థితి లేకుండాపోయింది.

భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి సీపీఐ(ఎం)ను గెలిపించండి

మొదటి పేజీ తరువాయి

నివారణ కోసం కూడా కృషి చేస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ గతంలో దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలన చేసిందని, వారి పాలనలో కుంభకోణాలు, రైతుల ఆత్మహత్యలు, ప్రజల బాధలు చూశామన్నారు.వారికి ఓటేస్తే మరోమారు అవే పరిస్థితిలో వస్తాయన్నారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలను ఓడించి సుత్తికొడవలి నక్షత్రంగుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి రమేశ్, పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశ్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు,మంచాల మధు, పట్టణ కార్యదర్శి కోడె బాలనర్సింహ, మండల, పట్టణ కమిటీ సభ్యులు భిక్షపతి, జంగయ్య, జగన్, లక్ష్మయ్య, వీరారెడ్డి, జనార్దన్‌రెడ్డి,వలి, ముత్యాలు,శివ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాట్లపై చేపట్టిన చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఎన్నికల నిర్వహణలో భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలలో చేపట్టిన రూట్లు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటర్ల సంఖ్య, స్వీప్ ప్రచార కార్యక్రమాలు, ఎపిక్ కార్డుల పంపిణీ, ఓటరు స్లిప్పుల పంపిణీ,వికలాంగులు, 80 వయస్సు పైబడిన వారికి హోమ్ ఓటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లు, అత్యవసర విభాగాల సిబ్బందికి 12-%ణ% పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలు, ఇప్పటి వరకు సీజ్ చేసిన మద్యం, నగదు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో ఏర్పాట్లు, భువనగిరి అరోరా కాలేజీలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లపై, ఇవిఎం యంత్రాల ర్యాండమైజేషన్, పోలింగ్ సిబ్బంది వివరాలను, ఎన్నికల నిబంధనలను పాటించేలా ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలెన్స్, వీడియో వీవింగ్ టీములు నిర్వహిస్తున్న పనులను వివరించారు.ఈ డిప్యూటీ పోలీసు కమిషనర్ ఎన్నికల ఏర్పాట్లలో తీసుకున్న బందోబస్తు చర్యలను, చెక్ పోస్టుల పనితీరును, వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకుంటున్న చర్యలను, కౌంటింగ్ కేంద్రంలో బందోబస్తు, ఇవిఎం యంత్రాల సెక్యూరిటీ తదితర ఏర్పాట్లను వివరించారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లెపల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా ఆదివారం 102వ ఉచిత వైద్య శిబిరాన్ని బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలో నిర్వహించారు.శిబిరం నందు శ్రీ ఆర్ కె హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్‌కుమార్, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ అశ్లేష లు 200 మంది రోగులకు షుగర్, బీపీ, న్యూరోపతి, బీఎండీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి

- సీపీఐ(ఎం)మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకలను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని మిర్యాలగూడ



సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం అడవిదేవులపల్లి మండల పరిధిలోని ఉల్సాయిపాలెం, మొలక్కచర్ల, చింత చెట్టుతండా, బాల్నేపల్లి, చిట్యాల, గోనియా తండా, చంప్లా తండా, కొత్త నందికొండ, జీలకర్ర కుంట తండా, అడవిదేవులపల్లి, ముది మాణిక్యం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో తండాల్లోమంగళ హారతులతోమహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని ప్రజలను కోరారు. మిర్యాలగూడ నియోజవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తరపున పారిశ్రామికవేత్తలు పోటీలో ఉన్నారని, వారిని గెలిపిస్తే కాంట్రాక్టర్ల కోసం పనిచేస్తారన్నారు. తనను గెలిస్తే అట్టడుగు వర్గాల వారి కోసం పనిచేస్తానని హామీయిచ్చారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లోసుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసిగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘ కార్యదర్శి శ్రీరాములు నాయక్, మండల కార్యదర్శి జఠంగ సైదులు, కుర్ర సైదా నాయక్, పూజల సర్వయ్యసీనేని రాంబాబు, రామాంజి, శివ నాయక్, కోటిరెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు

నవతెలంగాణ-మాడుగులపల్లి

ముచ్చటగా మూడోసారి కూడా బీఆర్ఎస్ గెలుపు ఖాయమని మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు, పార్లమెంట్ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌లు అన్నారు. ప్రగతి యాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని పాములపహడ్, పోరెడ్డి గూడెం, చిరుమర్తి, ఆగామోత్కుర్, గుర్రప్పగుడెం, బొమ్మకల్లు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సర్వేలలో ప్రతి ఒక్క సర్వే కూడా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని వెల్లడించాలని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఏముండే వచ్చిన తర్వాత ఎలా ఉందనేది ప్రజలు గమనించాలన్నారు. తాను మిర్యాలగూడలో గెలిచిన తర్వాత నియోజకవర్గంలోని గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని తెలిపారు. తాను చేసిన అభివృద్ధి చూసి మరోసారి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పి కోఆప్షన్ మోషన్ అలీ,ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు,ప్యాక్స్ చైర్మన్ సల్కునూర్ స్వా



రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ వేములపల్లి జెరిపోతుల రాములు గౌడ్, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు పారుట్ల బాబయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మిరియాల మధుసూదన్, పాములపాడు ఎంపీటీసీ కళింగ రెడ్డి, సర్పంచ్ యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి,పోరెడ్డిగుడెం సర్పంచ్ పోరెడ్డి కోటిరెడ్డి, చిరుమర్తి సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం,ఆగా మోత్కూర్ సర్పంచ్ ఆగా అఫ్జల్, గుర్రప్పగుడెం సర్పంచ్ కర్ర వనమ్మ ఇంద్రారెడ్డి, బొమ్మకల్ సర్పంచ్ మారుతి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రేపు, ఎల్లుండి శిక్షణా తరగతులు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వీ కర్ణన్

నవతెలంగాణ-నకిరేకల్

జిల్లాలో ప్రిసైడింగ్ అధికారులు, సహయ ప్రిసైడింగ్ అధికారులకు ఈనెల 21, 22 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఆదివారం నకిరేకల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నకిరేకల్ నియోజకర్గంకు సంబందించి ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వి. కర్ణన్ పరిశీలించి రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్‌తో చర్చించారు. నవంబర్ 21,22 తేదీలలో శిక్షణా తరగతులు ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు సెషన్ వారీగా ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓపీఓలకు ఈ నెల 25న శిక్షణా తరగతులు ఉదయం, మధ్యాహ్నం సెషన్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమకు కేటాయింపు చేసిన ఆయా తేదీలలో ఆర్డర్ ప్రకారం హాజరు కావాలని తెలిపారు. హాజరు కాని వారిపై క్రమ శిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శిక్షణా కేంద్రం నందు ఏర్పాటు చేయనున్న ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, తహశీల్దార్ జి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మీరేసిన ఓటుతోనే అభివృద్ధి చెందిన సూర్యాపేట

- అభివృద్ధి చేసే వారికి మళ్లీ పట్టం కట్టండి
- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

మీరు వేసిన ఓటుతోనే పదేండ్లలో సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు.ఆదివారం స్థానిక నల్లాలబావి వద్ద గల తేజ హైస్కూల్‌లో ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమల్ల కృష్ణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు వేసిన ఓటుతోనే పదేండ్లతో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. గతంలో హైదరాబాద్ మూసీ నీరు తాగే పరిస్థితి ఉండేదని నేడు మిషన్ భగీరథ ద్వారా దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇంటింటికి మంచినీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు.గతంలో దీపాల వెలుతురుతో చదువుకునే పరిస్థితులు ఉండేయని, నేడు తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక 24 గంటల కరెంటుతో పాటు దేశంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే అని కొనియాడారు. మోడీ రాష్ట్రమైన గుజరాత్‌లో సైతం ఇప్పటికి ప్రతిరోజు ఆరు గంటలే కరెంటు ఇస్తున్నారని తెలిపారు. 2014 ముందు ఆ తర్వాత జరిగిన అభివృద్ధిని బెరీజు వేసుకొని తమ ఓటు వేయాలన్నారు.వ్యాపారస్తులను గతంలో చందాల పేరుతో దందాలు నిర్వహించి బెదిరించే వారని,నేడు శాంతిభద్రతలతో ప్రశాంత వాతావరణంలో వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, కాచం సత్యనారాయణ, బండారు రాజా, తోట శ్యాం ప్రసాద్, చల్లా లక్ష్మీకాంత్, మీలా వంశీ, బెలిదే శ్రీనివాస్, నల్లపాటి శ్రీనివాస్, బిక్కుమళ్ళ సోమేశ్వర్, దారం వెంకన్న, కక్కిరేణి చంద్రశేఖర్, రాచకొండ శ్రీనివాస్, ముప్పారపు నాగేశ్వరరావు , బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలిల సంక్షేమానికి సౌభాగ్యలక్ష్మీ పథకం

పద్మశాలి సంఘం ఆత్మీయ సమావేశంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తన పదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో కరువు, ఆకలిచావులు, ఆత్మహత్యలు లేకుండా చేసిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లాకేంద్రంలో జరిగిన జిల్లా పద్మశాలీ సంఘం ఆత్మీయసమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు చేనేత కార్మికులు పెద్దసంఖ్యలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.ఆనాటి ప్రభుత్వాలు నేతన్నల కష్టాలను పట్టించుకోలేదన్నారు. ఈసారి బీఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పద్మశాలి మహిళలకు మేలు చేసే విధంగా సౌభాగ్య లక్ష్మి పథకం అమలు చేస్తామన్నారు.ప్రతిమహిళకు నెలకు రూ.3500 సహాయం అందజేస్తామన్నారు. సద్దల చెరువు మినీట్యాంక్ బండ్ మాదిరిగా పుల్లారెడ్డి చెరువు, నల్ల చెరువులను సుందరంగా మార్చి మరొక రెండు మినీ ట్యాంక్ బండ్ ల నిర్మాణం చేస్తామని, సూర్యాపేటకు రీజినల్ రింగ్ రోడ్, నక్లెస్ రోడ్ నిర్మాణం చేస్తామన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, వెయ్యి ఎకరాలలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి పదివేల మంది కి ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఈసందర్భంగా సూర్యాపేట పద్మశాలి భవన్, మార్కండేయ ఆలయం, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ శ్రీనివాస్, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, మిట్టకోల యుగంధర్, దూలం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

తండాలను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌దే



నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి గిరిజన తండాలు కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోనే అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు.ఆదివారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని రుస్తాపూర్, పెద్దతండా,రాంపూర్‌తండా, సంధ్యాతండా,ముల్కాపూర్,బిల్లానాయక్‌తండాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇందిరాగాంధీ హయాంలోనే గిరిజన తండాల్లో భూములు పంచడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే జరిగిందన్నారు. నీళ్ల,నిధులు.నియమాకాలప ఏరుతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణరాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం తప్ప ఏ కుటుంబమూ బాగుపడలేదన్నారు.ఆలేరు నియోజకవర్గాన్ని పదేండ్లుగా పరిపాలిస్తున్న గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి దోచుకోవడం.. దాచుకోవడం మాత్రమే పనిగా పెట్టుకున్నారని,అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు.అందుకని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే 6 గ్యారంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు.ప్రతి తండాలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రోడ్లు, కావాల్సిన వసతులను అందించే బాధ్యత తీసుకుంటానన్నారు. కరోనా కష్టకాలంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల వారికి సేవ చేశానన్నారు.తండాలలో వాటర్ ఫిల్టర్లు క్యాన్లు పంపిణీ చేశానన్నారు.అధికారం వస్తే అభివృద్ధి పలాలు అందరికీ అందించేలా నిరంతరం సేవకుడిగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అశోక్ మంగ్లీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుడిపాడు మధుసూదన్‌రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు భాస్కర్‌నాయక్, మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్,మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామానికి చెందిన సుమారు 20 మంది యువకులు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో సంకూరి శ్రీకాంత్, ఉచ్చంతల భాస్కర్, ఉచ్చంతల నవీన్, సోమారం రాజశేఖర్, ఉచ్చంతల భరత్, తుమ్మల జహంగీర్, ఉచ్చంతల సురేష్, పాండాల ఉదయ్, తుమ్మల విష్ణు, కొండ మహేష్, పాండాల శ్రీధర్, మేడబోయిన మల్లేశ్, సంకూరి రజినీకాంత్, ఉడుత కుమార్, సంకూరి వంశీ, సంకూరి సందీప్, పాండాల బాలకృష్ణ, మేడబోయిన భరత్, బన్ని రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వడపర్తి సర్పంచ్, కాంగ్రెస్ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణా రెడ్డి,



చీమలకొండురు సర్పంచ్ జిలుగు సతీష్ పవన్ పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు తీర్చేది కాంగ్రెస్సే

● కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం
నవతెలంగాణ-చిట్యాలటౌన్



సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి లబ్ది పొందేలా అమలు చేస్తామని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని ఎలికట్టే, పెదకాపర్తి గ్రామాలలో ఆదివారం రాత్రి నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పేదవాళ్లకు, తెలంగాణ ఉద్యమకారులకు చేసింది ఏమీ లేదు అని అన్నారు . రాష్ట్ర ప్రజలు మొత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తనని గెలిపించవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహా పాల్గొన్నారు.

బాలునాయక్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-చింతపల్లి

బాలునాయక్ గెలుపు ఖాయమని సాయిరెడ్డి గూడెం సర్పంచ్ కేశగోని రవీంద్ర గౌడ్, అన్నారు. చింతపల్లి మండలంలోని సాయి రెడ్డి గూడెం గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని వారు అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బడుగు బలహీన వర్గాలకున్యాయం జరిగిందని, ఎక్కడ భూకబ్జాలు జరగలేదని, ఎక్కడ రౌడీయిజం చేయలేదని ప్రతి పేదవాడికి న్యాయం జరిగిందని వారు అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు అని వారన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో బాలునాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని అసెంబ్లీకి పంపియాలని వారు కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్నటువంటి అంశాలు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని వారన్నారు. అనంతరం సాయి రెడ్డిగూడెం గ్రామంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు గ్రామ శాఖ అధ్యక్షుడిగా తీసుకుని సతీష్, ఉపాధ్యక్షుడిగా ఆరకంటి సైదులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సాటు మహేష్ ను, కార్యదర్శిగా కేశగోని మహేష్ ను, కార్యదర్శిగా కేశగోని బాల్ జంగయ్య , శేషగోని సైదులు, ఈసీ మెంబర్లుగా బాజేపల్లి మహేందర్, బాజపల్లి సైదులు, బొమ్మ కంటి యాదగిరి,, బొడ్డు జంగయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పాలకీడు

జానపహాడ్ దర్గా కల్మెట్తండ గ్రామంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించడం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్. వి సుబ్బారావు,జెడ్పీటీసీ మాలోత్ మోతీలాల్ నాయక్,ఎంపిటిసిలు బానోత విజయ వెంకట్, రమావత్ నీమా నాయక్,నాయకులు సైదనాయక్,సందీప్, పోతురాజు జ్యోతి,నాగరాజు, మధు నాయక్, శోబాన్ బాబు,నాగయ్య,శ్రీకాంత్,శేషు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య
నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండలాపురం గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో పొడిచేటి వీరమల్ల గౌడ్, తీగల వెంకటయ్య, తీగల అరుణ్ కుమార్, సలివోజు పుండరీక చారి, పొడి శెట్టి ముత్తయ్య, మాధాసు నాగయ్య, మర్రి నితిన్, తీగల నాగయ్య, యతకుల ప్రవీణ్, కంధికంటి శరత్, జిల్లా హేమంత్, జిల్లా చంటి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌రావు, మండలాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ శంభయ్య, నాయకులు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కూసుకుంట్ల గెలవాలంటూ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామంలోని అమ్మవారి గుడిలో ఆదివారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను అమ్మవారి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ గౌడ్,లింగస్వామి,అర్చకులు వెంకటాచారి పాల్గొన్నారు.

జయవీరునికి జన నీరాజనాలు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తిరుమలగిరి సాగర్ మండలం ఎర్రచెరువు తండా, నెల్లికల్ తండా,పిల్లిగుండ్ల తండా, చంచువాని తండా, మూల తండా జాల్ తండా, గోడుమడక, చెన్నాయి పాలెం, తిమ్మాయి పాలెం, చింతల పాలెం నాగార్జునపేటలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాల్ తండాలో యువకులు, మహిళలు, ప్రజలు గజమాల వేసి ఘన సన్మానం చేశారు. అనంతరం వినూత్నంగా ఎడ్ల బండిపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదల ప్రభుత్వం రావాలంటే దొరల రాజ్యం కులాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపిపి రమావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఉంగరాల శ్రీనివాస్, సర్పంచ్ పమ్మిజనార్ధన్ రెడ్డి, సక్కునాయక్, రమావత్ సర్యన్ నాయక్, జవహర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, మండల యూత్ అధ్యక్షుడు అనుముల అంజి, మండల ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు పుట్లూరి రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి లాలునాయక్, మాజ ఎంపిటిసి రామావత్ బీలునాయక్, రమావత్ పాండునాయక, మామవత్ రమేష్ నాయక్ రపగడాల నాగరాజు, కెలావత్ నాగేష్, సళ్ళ హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని రామలక్ష్మీ పురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం సంజీవరెడ్డి, ఒకటో వార్డు మెంబర్ అన్నెం వీరారెడ్డి, ఐదవ వార్డ్ మెంబర్ తుపాకుల గురవయ్య, తుపాకుల రామయ్య అమరబోయిన నాగేశ్వరరావు, మీసాల నాగరాజు. వీర నాగిరెడ్డిలు ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కన్నా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల కోటిరెడ్డి, సాగర్ రెడ్డి, సుభాష్ రెడ్డి రెడ్డి, వెంకట్ రెడ్డి పాపిరెడ్డి, నరసింహారెడ్డి, చిన్న వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, పాముల శంకర్ పాల్గొన్నారు.

మ్యాచ్ తిలకిస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం అనంతరం తన క్యాంప్ ఆఫీసులో భోజనం తర్వాత విరామ సమయంలో ఆదివారం ఉత్కంఠంగా జరుగుతున్న ఆస్ట్రేలియా, ఇండియా క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌ను పాల్వాయి స్రవంతిరెడ్డి, ఎంపీపీ పల్లె కళ్యాణి ఆసక్తిగా చూశారు. వికెట్లు తొందరగా కోల్పోయి భారీ స్కోరు చేయనందున కప్పు వచ్చేనా అని సందిగ్దంలో ఉన్నట్లు తెలుస్తుంది. రెండుగంటల తర్వాత ప్రచారాన్ని ఆయన మొదలుపెట్టారు.

ప్రారంభమైన కోట మైసమ్మ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని ఇండ్ల కోటయ్యగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కోట మైసమ్మ బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది కార్తీక మాసంలో మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో ఈ నెల 19 నుండి 21 వరకూ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు సుప్రభాత సేవ ప్రాతకలార్చన చండీహెూమం మండపారాధన పూర్ణాహుతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో దేవాలయం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చౌటి అంజనేయులు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో నవీన్ సిబ్బంది విరలేశ్వర్ కోటయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి గెలిపించండి

నవతెలంగాణ-మాడుగులపల్లి

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మిర్యాలగూడ నియోజక అభివృద్ధి అధిక నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేశారని భాస్కర్ రావు హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని మాడ్గులపల్లి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గెలుపు కోసం మైనార్టీలతో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు షేక్ ఖాసీం,షేక్ ఇమామ్ అలీ, షేక్ సుబాహాని, షేక్ జాని, షేక్ సలీం, షేక్ జరీనాబేగం, ఖాసింబీ, ఖాదర్ బీ, జాన్ బీ, ఉస్సేన్ బీ, అజ్జాల్ బీ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణం నుండి కాంగ్రెస్‌లో చేరికలు జరిగాయి. పట్టణంలోని బీఆర్ఎస్ కౌన్సిలర్ షేక్ జావిద్, మాజీ కౌన్సిలర్ అలగడప గిరిధర్, ఇస్లాంపురం కౌన్సిలర్ గని మాజీ కౌన్సిలర్ చెనగాని యాదగిరితో పాటు మరి కొంతమంది ఇతర పార్టీల కార్యకర్తలు మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు తదితరులు ఉన్నారు.

గులాబీ జెండాను ఎగరవేయాలి

ఇంటింటి ప్రచారంలో భాస్కర్‌రావు సతీమణి జయ



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో గులాబీజెండా ఎగరవేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు సతీమణి నల్లమోతు జయ కోరారు. ఆదివారం పట్టణంలో పలువార్డులలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి నియోజవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని మరో మారు అవకాశం కల్పించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటు నుండి ప్రజా సమస్యల పరిరక్షణ కోసం పాటుపడతారన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అభివృద్ధి సంక్షేమ పథకాలే భాస్కర్‌రావు గెలుపుకు దోహద పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కమ్మగూడ గ్రామంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీను నాయక్, శేఖర్, షరీఫ్, శివ, యాదయ్య, నజీర్, మారి, వెంకటేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

మర్రిగూడ :మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయితగోని పాపయ్య, వరికుప్పల గంగయ్య, పల్లె వెంకటయ్య, ఏర్పుల మల్లయ్య, పల్లె వెంకటయ్య, ఏర్పుల డబ్బా నరసింహ, మానుపాటి యాదయ్య, ఏర్పుల కృష్ణయ్య, పల్లేటి గిరి, ఐతగోని రాజు, ఏర్పుల శేఖర్ పాల్గొన్నారు.

సీపీఐలో చేరికలు

మర్రిగూడ :మర్రిగూడ మండలం కొట్టాల గ్రామానికి చెందిన డబ్బు నరేందర్, బుర్రరామ్, మండలి నరేష్ ఆదివారం సీపీఐలో చేరారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఈదుల భిక్షం రెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్,నాయకులు బుర్ర శేఖర్, ఎరకల నిరంజన్ గౌడ్, ఆకుల రఘుమయ్య, చల్లం పాండు రంగారావు, అల్వాల నరసింహ, ఆకుల వెంకట్రామ్, ఎలిమినేటి కార్తీక్ రెడ్డి, అయితే పాక హరికృష్ణ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

నవతెలంగాణ-వలిగొండరూరల్
వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వలిగొండ మండలం గొల్నేపల్లి, నాగారం, చర్లకాలనీలో వికలాంగుల హక్కుల జాతి వేదిక ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కావాలంటే చట్టసభల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు బర్ల పార్వతి, గంగాపురం కృష్ణ, గంగాపురం రాములు, దుర్గాప్రసాద్, రాములు, శ్రీను, ఎదురుగుంట్ల కమరమ్మ, రవి, బోదాస్ పద్మ, అంజమ్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మంత్రిని కలిసిన అయోధ్య యాదవ్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్
జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సూర్యాపేట క్యాంప్ ఆఫీస్‌లో యాదవ సభ యాదాద్రిభువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్ కలిసి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయోధ్య యాదవ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి



కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. మునుగోడు నుంచి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని తెలంగాణలో కేసీఆర్‌ను మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ సాధించాలని మంత్రి అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గంట హరియాదవ్, ఊర రామ్మూర్తియాదవ్ పాల్గొన్నారు.

కోతులు, కుక్కల బెడదను అరికట్టాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్
ఆలేర మున్సిపాలిటీలో కోతులు, కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రతరమైతుంది..పాలకులు, అధికారులు వాటి నిర్మూలనకు మాత్రం చర్యలు శూన్యమని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ చక్రపాణి పలుమార్లు వాటి నిర్మూలనకు తగు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం కనబడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆలేరు పట్టణకేంద్రంలో కోతుల, వీధి కుక్కల బెడద చాలా తీవ్రమైంది. కోతులు, ఇళ్లల్లో చొరబడి వస్తు సామగ్రిని చిందర వందర చేస్తూ బీభత్సం సృష్టిస్తూ మహిళలను ,చిన్నారులను, వృద్ధులను గాయపరుస్తున్నాయని పలువురు కాలనీవాసులు వాపోతున్నారు. కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ వీధులలో తిరిగి ప్రజలను బయానక వాతావరణం సృష్టిస్తూ దాడి చేస్తున్నాయని, మేకలను, గొర్రెలను, పాడి పశువులను కరుస్తూ రేబీస్ వ్యాధి ప్రబలేలా చేస్తున్నాయని బాధితులు పేర్కొన్నారు. ఆలేరులో రేబీస్ వ్యాధినపడి మహిళ మృతి చెందిన సంఘటన కూడా ఉన్నాదని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు దృష్టిలో ఉంచుకొని కోతులను, నిపుణుల చేత బందించి సురక్షితమైన అటవీ ప్రాంతంలో వదిలిపెట్టాలని, కుక్కలకు మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం కుటుంబా నియంత్రణ ఆపరేషన్ చేయించి, భవిష్యత్‌లో వాటి సంతతి వృద్ధి చెందకుండా చూడాలని నిబంధనలు ఉన్నాయి.కాగా కోతులు, కుక్కల నిర్మూలన కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని, వాటి భారీ నుండి ప్రజలను సంరక్షించాలని కోరుతూ ఇటీవల మున్సిపల్ కమిషనర్ చక్రపాణికి ఆలేరు పట్టణానికి చెందిన బందెల. సుభాష్, సుంకరి. సృజన్, వడ్డేమాన్. నరేందర్, సంతోష్ పురపాలక కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసిన విషయం విధితమే.

రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్
రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడాకారుల ఎంపిక 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈనెల 18వ తేదీన సూర్యాపేటలోని కూడా క్రీడా ప్రాంగణంలో ఎస్‌జీఎఫ్ భాగస్వామ్యంతో క్రికెట్ అండర్ 17 క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. యాదాద్రి భువనగిరి పట్టణానికి చెందిన గణేష్ క్రికెట్ అకాడమీ జీసీఏలో బాలుర విభాగంలో అక్షయ్ కుమార్, పులిగిల్ల శశాంక్, బాలికల విభాగంలో బర్ల హిమ వర్షిని, అవంతిక, నిశ్చ శ్రీ రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడకు ఎంపికైనట్లు హెడ్ కోచ్ రాకూర్ వినయ్‌సింగ్ తెలిపారు. ఈ



సందర్భంగా గణేష్ క్రికెట్ అకాడమీ సంస్థ మేనేజర్ ఆబోతుల గండేశ్వరరావు మాట్లాడుతూ పేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ అకాడమీ ముందంజలో ఉంటుందన్నారు. ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి స్టాలిన్ బాబు, ఆబోతుల కేతన్ కుమారులు ఉన్నారు.

ఇందిరాగాంధీ 106వ జయంతి

నవతెలంగాణ-భువనగిరి
స్థానిక 24వార్డు లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్ల గుర్గుల రఘు బాబు గ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వ మాట్లాడుతూ ఇందిరాగాంధీ సేవలు మరువలేనివన్నారు.



ఈ కార్యక్రమంలో పడిగేలా ప్రదీప్, శ్యామ్‌గౌడ్, కమ్మ ఉదయ్, మసూద్, శివ, పూర్ణచందర్, మంద యాదగిరి పాల్గొన్నారు.

రాజపేట: రాజపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు బిదేని నవీన్ కుమార్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కాలే సుమలత, నమిల కేదారి, గౌటే లక్ష్మణ్, అంకతి బాలయ్య, సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం పాల్గొన్నారు.

చిరుమర్తి కూతురు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్
నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ ఆయన కూతురు మానస ఆదివారం నక్రేకల్ పట్టణంలోని వివిధ వార్డులలో



ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా చిరుమర్తిని గెలిపించినట్లయితే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా వివరించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు ఉన్నారు.

కూనూరు ఉపసర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్
భువనగిరి మండలంలోని కూనూరు గ్రామ ఉపసర్పంచ్ గుండ్ల శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు అనిల్‌కుమార్‌రెడ్డి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుంభం మాట్లాడుతూ చేయి



గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓటు వేసి గెలిపిస్తే మీకు సైనికుడిగా పనిచేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్, వార్డు సభ్యులు వడి నాగరాజు, గోపి సుధాకర్ పాల్గొన్నారు.

రాజాపేటలో ముందంజలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట
బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం రాజాపేట మండల కేంద్రంలో ముందంజలో కొనసాగుతుంది. ఆదివారం ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు గొంగిడి సునీతను గెలిపించుకోవాలన్నారు. రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంధిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల రాజు, మోత్కుపల్లి ప్రవీణ్, సట్టు తిరుమలేశ, రేగు సిద్ధులు, ఎర్ర గోకుల జస్వంత్, మాడిశెట్టి సత్యనారాయణ, బిల్ల శ్రీనివాసులు, మంచాల వీరేశం, చింతల దాసు, కాకళ్ళ ఉపేందర్, కోటయ్య, కనకయ్య, ఎర్ర గోకుల సత్తయ్య, బిల్లకుదురు రాజు, ఉప్పలయ్య, చంద్రయ్య ,ఆడెపు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

నవతెలంగాణ-రాజాపేట
ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా జరుపుకోవాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాజాపేట మండలం సమస్యాత్మక గ్రామమైన రఘునాథపురం ఫ్లాగ్ మార్చ్ పోలీసు సిఐఎస్‌ఎఫ్ జవాన్లతో కలిసి నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్‌మార్చ్ కొనసాగించి ఓటర్లలో మనోధైర్యాన్ని నింపారు. రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-వలిగొండరూరల్
మండలపరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఐదుగురు వార్డు సభ్యులు గ్రామాలకు చెందిన పలువురు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడవెల్లి



సత్తమ్మయాదయ్య, మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్, ఉక్కుర్తి స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం వెంకటేష్, బైరు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తులు పోగొట్టుకున్న బ్యాగ్,సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-రాజాపేట
శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో హైదరాబాద్‌కు జానీ శ్రీదేవి చెందిన భక్తురాలు పోగొట్టుకున్న సెల్‌ఫోన్, హ్యాండ్ బ్యాగ్ అందించారు. విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు శ్రీశైలం విజయ్‌కుమార్ సెల్‌ఫోన్ కలిగిన బ్యాగును గుర్తించి అధికారులకు అందజేయగా అందులో కొంత డబ్బు, కొన్ని ముఖ్య కార్డ్స్, సుమారు రెండు రూ.లక్ష గల మొబైల్ ఫోన్లు వున్నాయి. హోంగార్డులు ఏఎస్ఐ రాజయ్యతో కలిసి భక్తురాలికి అందజేయగా ఆమె వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలపక్షాన పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ కోరారు. ఆదివారం మండలంలోని మన్నెవారి పంపు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, పాండాల మైసయ్య, మోటే ఎల్లయ్య కొండాపురం యాదగిరి, కూకుట్ల కృష్ణ, దయ్యాల మల్లేష్, పాండాల ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

మైనారిటీలంతా కాంగ్రెస్‌కే మద్దతు

నవతెలంగాణ-భువనగిరి
మైనార్టీలు కాంగ్రెస్‌కు మద్దతుగా ఉండాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం గ్యాస్‌ఫైల్ చర్చ్ వద్ద క్రైస్తవుల ప్రార్థన అనంతరం ఆయన వారితో మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ మతాలకు, కులాలకతీతంగా పనిచేస్తుందన్నారు. మైనార్టీలకు రిజర్వేషన్లు కాంగ్రెస్ మాత్రమే అమలుపరచిందన్నారు. క్రిస్టియన్ మైనార్టీలు ఎంతో కాలం నుంచి ఎదుర్కొంటున్న శ్మశానవాటికల సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి మైనార్టీలు మద్దతించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బట్టు ప్రేమ్, నిశాంగి కల్యాణ్, గోగు సాయియాదవ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకటనలు హాస్యాస్పదం

నవతెలంగాణ-మునగాల

గ్రామంలోని అందరికి కలకోవ ఊర చెరువులో సభ్యత్వాన్ని ఇస్తామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చెప్పటం హాస్యాస్పదంగా వుందని చెర్వు సహకార సంఘం చైర్మన్ అనంతు గురవయ్య అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారానికి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బొడ్రాయి సాక్షిగా ఇలా ప్రమాణం చేయటం ఏమిటని ప్రశ్నించారు. చెరువు సంఘాలలో ముదిరాజులకు బెస్తలకు మాత్రమే సభ్యత్వ అవకాశం వుంటుందని చెప్పారు. ఈ విషయమై ఎన్నికల కమిషన్ మలయ్య యాదవ్ పైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. మలయ్య యాదవ్ మాట్లాడిన వీడియో క్లిప్ లను ఎన్నికల కమిషన్‌కు రిపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు పాతకోట్ల లింగ య్య, కార్యదర్శి బుర్రి బాబు, సంఘ డై రెక్టర్ కొంపెల్లి లింగయ్య, మండవ వెం కన్న, కొంపెల్లి అయ్యన్న, పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటుకు కేటీఆర్ హామీ ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నికల ప్రచార నిమిత్తం మిర్యాలగూడకు వస్తున్న రాష్ట్ర మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయమై స్పష్టమైన హామీ ఇవ్వాలని జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు జాడి రాజు, నాగేశ్వరరావు,జయరాజులు కోరారు. ఆదివారం మిర్యాలగూడలో విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం రెండు సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించకపోవడం బాధాకరమని ఈ ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలో రాగానే జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తామని స్పష్టమైన హామీ నియోజకవర్గ ప్రజలకు ఇవ్వాలని సూచించారు. లేనిపక్షంలో నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు, జిల్లా సాధన సమితి సభ్యులు జిల్లా ఏర్పాడాలని కోరుకునేవారు వ్యతిరేకంగా ఓటు వేసే అవకాశం ఉందన్నారు. మంత్రి కేటీఆర్ జిల్లా ఏర్పాటుపైనే ప్రధాన హామీ ఇవ్వాల్సి ఉందన్నారు.సమావేశంలో సైదులు, పరమేష్, దశరథ్ నాయక్,మురళీ, వెంకటయ్య, వెంకయ్య,తదితరులు వున్నారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా రాంబాబు

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంతగాని రాంబాబు గౌడ్ ఆదివారం కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాంబాబు గౌడ్ మాట్లాడుతు సూర్యాపేటలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు ఈ ఎన్నికకు సహకరించిన టిపిసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, టిపిసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావులకు ధన్యవాదాలు తెలియచేశారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.



వికలాంగుల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట

నవతెలంగాణ-పెన్‌పహాడ్

దివ్యాంగుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు నహీం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ రకాల పింఛన్లు పెంచడంతో పాటు ప్రత్యేకంగా దివ్యాంగుల పింఛన్లు అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగువేల నుంచి 6 వేలకు పెంచుతారని దివ్యాంగులను అన్ని విధాల ఆదుకోవడంలో జగదీష్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. దివ్యాంగులందరూ జగదీష్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల నాయకులు మల్లారెడ్డి, మండల దివ్యాంగుల అధ్యక్షులు సోమయ్య, రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు తూముల ఇంద్రసేనారావు, ఎంపీటీసీ సభ్యులు ఊరుకొండ జానకమ్మరాధాకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, గ్రామ పార్టీ అధ్యక్షులు ఒగ్గు గోపి, పిఎసిఎస్ డైరెక్టర్ రవి, షేక్ మస్తాన్, రహమాన్, సుభాన్, వినోద్, రామలింగయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



నర్రా రాఘవరెడ్డి వారసత్వాన్ని బలపరచండి

నవతెలంగాణ-చిట్యాల టౌన్

చట్టసభల్లో కమ్యూనిస్టులకు అవకాశం కల్పించడం ద్వారా నర్రా రాఘవరెడ్డి వారసత్వాన్ని బలపరచాలని సిపిఐఎం నగరికల్ నియోజకవర్గ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిట్యాల మండలంలోని వట్టిమర్తి ,వనిపాకల గ్రామాలలో ఆదివారం రాత్రి నిర్వహించిన సభలలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ,చట్ట సభల్లో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఉంటే ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో నర్రా రాఘవరెడ్డి నిరూపించారని అన్నారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజన, చిట్యాల మండల రూరల్ కార్యదర్శి ఆర్లూరి శ్రీనివాసులు, పార్టీ మండల నాయకులు శీల రాజయ్య, రాచకొండ శ్యాంసుందర్, బూర్గు విజయ్ కుమార్, గుడిసె లక్ష్మీనారాయణ ఐతరాజు నరసింహ, మాదరగొని వెంకన్న ,నేలికంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు మరవలేనివి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఇందిరా గాంధీ సేవలు మరవలేనిదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్, ఇందిరా గాంధీ గారి విగ్రహం దగ్గర పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆమె ఎంతో కృషిచేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అందరికీ న్యాయం జరుగుతుందని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేసి రాష్ట్రంలో ఈ దేశంలో , మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయుట కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి నెంబర్ చిరుమరి కృష్ణయ్య రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సి రెడ్డి , ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్ మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పల సైదులు , సీనియర్ నాయకులు ఆవుల బక్క రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ, రాగిరెడ్డి జగ్గారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షుడు మమ్మద్ గౌస్ మంగా నాయక్, బొంగరాల కిరణ్ కుర్ర వెంకన్న మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దామోదర్‌రెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని నారాయణగూడెం, అనంతారం గ్రామాల్లో సూర్యాపేట నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని గెలింపించాలని కోరుతూ గ్రామశాఖల అధ్యక్షులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జల సైదిరెడ్డిలు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రెవేశా పెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండలి జ్యోతి పిచ్చయ్య, మాజీ సర్పంచ్ షేక్ జానిమియా, ఉపసర్పంచ్ మామిడి మైసయ్య గజ్జల అంజిరెడ్డి, సామ సురేందర్ రెడ్డి, బోడ పరశురాములు, నీలకంఠం జానకిరాములు, ఉపాధ్యక్షుడు నారాయణ విజయ్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు సుంకరబోయిన సతీష్, కోశాధికారి ఆకారపు సైదులు, నకిరెకంటి యోగి, నాగయ్య, బ్రాహ్మచారి, సాగర్ రెడ్డి, సందీప్, నాగరాజు, సైదులు, లింగారెడ్డి, పవన్, నరేష్, రాములు, సంతోష్, వేణు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీర్ల అనిత ఐలయ్యకు 2001-2002 ఎస్సెస్సీ బ్యాచ్ మద్దతు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామ 2001-2002 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో ఇంటింటాప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీర్ల ఐలయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. చేయి గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మద్దతు తెలిపిన వారిలో పూర్వ విద్యార్థులు పాక జహంగీర్ యాదవ్, గడసందుల పాండు, ఈరబోయిన మహేష్, గడసందుల కృష్ణ, బలరాం, నగేష్, గుర్రం కవిత, బూర్గు శ్రీలత, పెంట శ్రీలత, నారికడప జంగమ్మ, చింతల సబితా, పులి మదవి, కేమిడి నవనీత ఉన్నారు.



మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెసఅధికారంలోకి వస్తేనే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ఆ పార్టీ నేతలు అన్నారు. ఆదివారం భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు నియోజకవర్గ కేంద్రంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరబోయిన గంగరాజు, అక్కినపల్లి నరేష్ ఉప్పుల రాంబాబు, ఎండి అబ్దుల్, వీరబోయిన శ్రీశైలం, తడకమల్ల పరశురాం, లింగమల్లు ,సందు వినోద్ ,ఎస్.కె అస్సేన్ ,రామారావు, రంగన్న ,నారాయణదాసు వెంకన్న, ఉప్పుల లింగయ్య, అక్కినపల్లి రాములు, సిద్ధిక్, మెంతబోయిన సౌనయ్య, సుమన్ యాదవ్ ,మామిడి నరేష్, వంశీ ,వెంకన్న ,కరీం, మడిపెద్ది నవీన్ ,,ఫయాజ్ పాల్గొన్నారు.

మాలధారణం.. నియమాల తోరణం

దీక్షా స్వాములకు అన్నదానం చేసిన జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

అయ్యప్ప దీక్ష వల్ల ఏకాగ్రత, క్రమశిక్షణ, ప్రశాంతత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది అని రాష్ట్ర మంత్రి సూర్యాపేట బిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక విద్యానగర్లో శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమ%శీ% లో ఆయన పాల్గొని మాట్లాడారు. సన్మార్గంలో నడవడానికి అయ్యప్పస్వామి మాలధారణ దోహద పడుతుందన్నారు. కుల మతాలకతీతంగా అందరూ ఒక్కటేననీ.. ప్రతి దీక్షాపరునిలో అయ్యప్పస్వామి కొలువై ఉన్నాడనీ తెలిపారు. దీక్షాకాలంలోనే కాకుండా ఆ సుగుణాలను జీవితాంతం పాటించాలనీ మండల దీక్ష చెబుతోందన్నారు. భక్తి పారవశ్యంతో, అకుంఠిత దీక్షతో స్వాములు 41 రోజులు దీక్ష చేయడం అభినందనీయమన్నారు. చన్నీటి స్నానంతో రోగాలు దూరమవుతాయని, చెప్పులు లేకుండా నడవడంతో రక్తప్రసరణ మెరుగవుతుందన్నారు. ఏకభుక్తంతో శరీరాకృతి మారుతుందన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతీ ఒక్కరి పై ఉండాలని ఆకాంక్షించారు.

పోలమోని లక్ష్మయ్య మృతి చాలా బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

పోలమోని లక్ష్మయ్య మృతి చెందడం చాలా బాధాకరమని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చేపూరి వెంకటేష్ అన్నారు. పోలేమోని లక్ష్మయ్య ఆర్అండ్‌బీలో పనిచేసుకుంటూ పదవి విరమణ పొందిన తర్వాత, కాంగ్రెస్‌లో చురుకైన కార్యకర్త నుండి కురుమేడు గ్రామంలో కాంగ్రెస్ నుండి పలుమార్లు ఒకటో వార్డుసభ్యునిగా గెలుపొంది కురుమేడు గ్రామం అభివృద్ధి లక్ష్యంగా పనిచేశాడని పలువురు గ్రామస్తులు కొనియాడారు. కురుమేడు గ్రామంలో ఒక పెద్దన్న పాత్ర పోషించాడని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన సేవలను కొనియాడారు. కురుమేడు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం ఆయన మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కొన్ని రోజుల నుండి అనారోగ్య సమస్య ద్వారా మాల్ పీపుల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శు క్రవారం మృతి చెందడం చాలా బాధాకరమని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. సంతాపం తెలిపిన వారిలో పొగాకు ఈశ్వరప్ప, మాంకాల సత్తయ్య, పూలమోని చంద్రశేఖర్, శిరమోని భాస్కర్, పోలమోని యాదయ్య, పోలమోని సత్యంఉన్నారు.



బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బబ్బూరి పోశెట్టి గౌడ్ ఆదివారం భువనగిరి మాజీ వైస్ ఎంపీపీ మోడేపు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎలాముల శాలిని జంగయ్య యాదవ్, జిలుగు సతీష్ పవన్ లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీత గెలుపు కోరుతూ కూతుళ్ల ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ఆదివారం గొంగిడి సునీత మహేందర్రెడ్డి ని గెలిపించాలని కోరుతూ వారి కూతుళ్లు శిరీష, అంజలి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేసిన అభివృద్ధి గురించి వివరించారు. తన తల్లి పేద ప్రజలకు సేవ చేసేందుకే ఎన్నికల బరిలో నిలబడిందని, మూడోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు, వెంకట పాపిరెడ్డి, అధికార ప్రతినిధి కోటగిరి. ఆంజనేయులు, కోరు కొప్పుల.కిష్టయ్య, గేదపాక .నాగరాజు ,ఐలి. కృష్ణ, గాజుల. నరసయ్య కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తుంగతుర్తిలో గాదరి హ్యాట్రిక్ విజయం తథ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, ఇంకా అభివృద్ధి పథకాలు, బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవాలంటే, కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ను మూడోసారి గెలిపించుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం తుంగతుర్తి నియోజకవర్గం ఎంతో వెనుకబడి ఉందన్నారు. డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ నేతృత్వంలో పదేండ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలతో లక్ష ఎకరాల పంటలు పండించుకుంటూ, నియోజకవర్గ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు.



మందుల సామేల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న కాంగ్రెస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉద్యమ నాయకుడు, మాజీ మండల అధ్యక్షులు దుంపల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీ పథకాలు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా రూ.2500, రూ.500కే గ్యాస్‌సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు, వరి పంటకు రూ.500 బోనస్ కల్పిస్తూ అదేవిధంగా గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత పథకం కింద 4000 రూ. నెలవారి పెన్షన్, 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, ఆడపడుచులకు వివాహ సమయంలో లక్ష రూపాయల ఇందిరమ్మ కానుక మరియు 10 గ్రాముల బంగారం లాంటి పథకాలను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందుతుందని తెలిపారు.

వట్టెజానయ్యయాదవ్‌పై దాడి

- తృటిలో తప్పిన ప్రమాదం
- బీఎస్పీ కార్యకర్తకు తీవ్ర గాయాలు
- గట్టికల్ గ్రామంలో ఉద్రుక్తత వాతావరణం

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు యస్ మండలం గట్టికల్లు గ్రామంలో ఆదివారం రాత్రి బీఎస్పీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్ ప్రచారం చేస్తుండగా ప్రత్యర్థులు దాడి చేశారు. దీంతో జానయ్య తృటిలో తప్పించుకోగా ఆయన అనుచరుడికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు గొడ్డళ్లు, కత్తులతో దాడి చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని జానయ్య ఆరోపించారు. పోలీసుల పనితీరుకు గ్రామ ప్రజలు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

మూడోసారీ గులాబీ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరులో మూడోసారీ ఎమ్మెల్యేగా సునీత గెలుపు ఖాయమని, ఆలేరు పట్టణ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు, ఆలేరు వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తుల అందరూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు, మున్నూరు కాపుల సభ్యుల అందరం సంఘం తరపున గొంగిడి సునీతమ్మ కు భారీ మెజార్టీ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం యువజన మండలి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, మున్నూరు కాపు సంఘ గౌరవ అధ్యక్షుడు ఎలుగల. పాపయ్య, ఎలగల. వంశీ, జూల. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మున్సిపల్ పరిధి లోని 179 పోలింగ్ బూత్ లో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు పంతం కృష్ణ ఆధ్వర్యంలో కెసిఆర్ సంక్షేమ పథకాలు ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తు పై ఓటు వేసి బ్యాలెట్ పై వరుస సంఖ్య 2 కారు గుర్తు పై ఓటు వేసి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గాని 3వ సారి గెలిపించాలని తన మహిళా అధ్యక్షురాలు సీస మహేశ్వరి ప్రభాకర్‌తో కలిసి మహిళలతో ఇంటి ఇంటి కి వెళ్లి బొట్టు పెట్టి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య గెలుపును కోరుతూ ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల. ఐలయ్య గెలుపు కోరుతూ మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ కార్డుల ఎన్నికల ప్రచారం ఇంటి ఇంటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని. మురళి, గ్రామ సర్పంచ్ వంగాల.శ్రీశైలం, సీనియర్ నాయకులు గుండ్ల.సంజీవరెడ్డి ,బండి.రాములు, గజరాజుల. ఉపేందర్ , కాలబల్ల, ఏదుల. రాములు, ఏదుల.నరసయ్య , గుర్రం. ఐలయ్య, బండి.రాజు, గాజు రాజుల. విక్రమ్, అందె. సురేష్. ఆలేరు మండల్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేరు మండల్ సోషల్ మీడియా కన్వీనర్, అందె. అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలు మారినంత మాత్రాన శత్రువులు మిత్రులౌతారా?

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాదిగ బిడ్డలైన సురేందర్ , దామోదర్ , మహేష్ మాదిగలను పొట్టన పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి మాదిగల పెద్దన్న మోత్కుపల్లి నర్సింహులు ఓటు వేయమనడం హాస్యాస్పదమని ,మాకు ఆదర్శంగా ఉన్న మీ నోట ఆ మాటలను పలకడం అతుచిక్కడం లేదని తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మోత్కుపల్లిని ప్రశ్నించారు. ఆలేరులో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మాదిగ జాతికి అంతో ఇంతో న్యాయం చేసిన టీడీపీను వీడి బయటికి రావడమే ఒక పెద్ద తప్పిదమని, అదిమరిచిపోయి మాట్లాదవద్దని హితవు పలికారని, మాదిగ జాతిలో సదా లక్ష్మి తర్వాత తరం నాయకుడు మీరే అని మీరు అనవసరమైన స్టేట్ మెంట్ లను ఇచ్చి అభాసుపాలు అవకూడదని కోరారు. ఆనాడు దళిత బంధు పథకం పెట్టడానికి అఖిలపక్షం మీటింగ్ పెడితే అంతరం కేసీఆర్ అభినవ అంబేద్కర్ అని చెప్పిన మీరే ఈ రోజు పార్టీమరినట్టు మాటలు మార్చడమేంటని ప్రశ్నించారు.